Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

ప్రజాతీర్పు

The people's Vcrdict

తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను

ప్రజాతీర్పు

The people's Vcrdict

తెలుగు జాతీయ దినపత్రిక

The Largest Circulated Telugu Fortnightly

సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహవంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్కూలేషన్ ఇన్‌చార్జిలు కావలెను

వెంటనే కావలెను

• బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు
ఆర్సీ ఇన్‌చార్జిలు • మండల రిపోర్టర్లు

అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 342 | హైదరాబాద్ | గురువారం 29 అక్టోబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOR

కాంగ్రెస్‌లో కుంపటి..!

బిల్లులు రాక ఎమ్మెల్యేలు పరేషాన్

- కాంట్రాక్టర్ల నుంచి స్థానికంగా ఒత్తిడి
- బయటపడ్డ జడ్చర్ల అనిరుధ్‌రెడ్డి
- బిల్లుల కోసం చావడానికైనా సిద్ధమేనని ప్రకటన
- అంతర్గతంగా పలువురు ఎమ్మెల్యేలు ఆవేదన
- బయటికి చెప్పుకోలేక వేదన
- రేవంత్ తీరుపై పెరుగుతున్న అసంతృప్తి



రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావొస్తున్న నేపథ్యంలో ప్రజల్లో అసంతృప్తి సంగతి పక్కన పెడితే ఆయన సొంత పార్టీలోని ఎమ్మెల్యేలే ఆయన తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీగా నియోజకవర్గాల్లో కనీసం తిరిగే పరిస్థితి లేక ముఖం చాటేస్తున్నారు. నియోజకవర్గానికి వెళ్తే కాంట్రాక్టర్లు, ద్వితీయ శ్రేణి నాయకులు తాము చేసిన పనులను బిల్లులు ఎప్పుడిస్తారనే భయంతో అటువైపు వెళ్లడం, వారిని కలవడం మానేశారు.

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ఏకంగా మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అయితే, నేను చస్తేనే బిల్లులు వస్తాయంటే చావడానికి సిద్ధమంటూ రేవంత్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు చేపట్టిన చిన్న కాంట్రాక్టర్లు, ద్వితీయ శ్రేణి నాయకులు బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో, వారి ఒత్తిడిని తట్టుకోలేక ఆయన ఈ మాటలు అన్నారు. తన నియోజకవర్గానికి రూ. 40 కోట్ల బిల్లులు రావాల్సి ఉంది.. నేను చనిపోతేనే నిధులు ఇస్తామంటే ఆమరణ నిరాహార దీక్ష చేసి చావడానికైనా సిద్ధం అని ఆయన బహిరంగంగా వ్యాఖ్యానించడం, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేల అంతర్గత ఆవేదనకు అద్దం పడుతోంది.

అందరు ఎమ్మెల్యేలదీ అదే పరిస్థితి..

విపక్ష పార్టీల ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు నిధుల సంగతి పక్కన పెడితే సొంతపార్టీ నుంచి గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పేరుకు అధికార పార్టీ అయినా, వారు నియోజకవర్గల్లో ఒక్క రూపాయి ఖర్చు చేసి పనులు చేసే పరిస్థితి లేదు. స్థానికంగా రోడ్లు, డ్రైనేజీలు, పాఠశాలల భవనాలు, ఇతర చిన్న చిన్న పనులు చేపట్టిన కార్యకర్తలు, కాంట్రాక్టర్లు నెలల తరబడి బిల్లులు రాక, పనులు చేసేందుకు చేసిన అప్పులు తీర్చలేక తలలు పట్టుకుంటున్నారు. ఈ క్రమంలో మా బిల్లులు మహా ప్రభో అంటూ రోజూ ఎమ్మెల్యేల చుట్టూ తిరుగుతున్నారు. బిల్లులు మోక్షానికి నోచుకోకపోవడంతో క్షేత్రస్థాయి క్యాడర్‌లో నైరాశ్యం అలుముకుంటోంది. నియోజకవర్గ అభివృద్ధి పనులకు నిధులు తెచ్చుకోలేకపోతున్నామనే భావన సాధారణ ఎమ్మెల్యేలను ఆత్మరక్షణలో పడేస్తోంది.

బడా కాంట్రాక్టర్లకు టంచనుగా..

రాష్ట్రంలోని బడా కాంట్రాక్టర్లకు.. అంటే మంత్రివర్గంలో ఉన్న సీనియర్లు, బడా కాంట్రాక్టర్ల నియోజకవర్గాలకు మాత్రం నిధులు, బిల్లుల మంజూరులో ఎలాంటి ఇబ్బందులు ఎదురు కావడం లేదు. వారి బిల్లులు టంచన్‌గా వచేస్తున్నాయి. మంత్రుల ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలు లేదా బడా ప్రాజెక్టుల కాంట్రాక్టర్లకు ట్రెజరీ నుంచి ప్రాధాన్యతా క్రమంలో చెల్లింపులు జరుగుతున్నాయతీ. గెలిచిన సాధారణ ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లోని చిన్న క్వాలిటీ పనుల బిల్లులను మాత్రం పక్కన పెడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ వ్యత్యాసం సాధారణ ఎమ్మెల్యేలలో తీవ్ర వివక్ష, అసూయ, ఆగ్రహానికి దారితీస్తోంది. ఇక బిల్లుల చెల్లింపులో ఆర్థిక శాఖ మంత్రి సతీమణి పది నుంచి ముప్పై శాతం వరకు కమీషన్ వసూలు చేస్తున్నారని బహిరంగంగా ఆరోపణలు చేసినా పట్టించుకునే వారే లేదు.

పట్టించుకోని రేవంత్‌రెడ్డి

కాంట్రాక్టర్లకు బిల్లుల బకాయి విషయాన్ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎలా చక్కబెడుతుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక లోటు, భారీ రుణభారం, గ్యారెంటీల అమలుకు కావాల్సిన వనరుల సమీకరణ దృష్ట్యా కఠినమైన ప్రాధాన్యతలను ఖరారు చేసుకోవాల్సి వస్తోంది. అయితే, కేవలం ఆర్థిక కారణాలను సాకుగా చూపిస్తూ సొంత పార్టీ ఎమ్మెల్యేలను, క్షేత్రస్థాయి క్యాడర్‌ను అసంతృప్తికి గురిచేస్తే అది రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై, ప్రభుత్వ స్థిరత్వంపై తీవ్ర ప్రభావం చూపనుంది. వారికి బిల్లులు చెల్లిస్తేనే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు.. ఆ తర్వాత వచ్చే ఎన్నికల్లో వారు పని చేసే అవకాశం ఉంది. లేదంటే రేవంత్‌రెడ్డికి ఆయన ప్రభుత్వానికి కష్టకాలమే. సొంత పార్టీ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వ్యాఖ్యలు ప్రభుత్వానికి ఒక స్పష్టమైన హెచ్చరిక ముల్లు లాంటివి. ఆర్థిక సంక్షోభాన్ని నెట్టుకొస్తూనే, సొంత పార్టీ శాసనసభ్యులకు నిధుల భరోసా కల్పించి అసంతృప్తికి అడ్డుకట్ట వేయడం రేవంత్ రెడ్డి పరిపాలనా నైపుణ్యానికి పెద్ద పరీక్షగా మారనుంది.



కాంగ్రెస్ గెలిచింది ఎన్ని?

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ దుస్థితిపై ప్రధాని మోదీ వ్యంగ్యాస్త్రాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 28 (ప్రజాతీర్పు)

నాలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయిన కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎన్ని

-2వ పేజీలో



ఉగ్రవాదానికి మద్దతిచ్చే దేశాలపై కఠిన వైఖరి

- ప్రపంచ దేశాలకు రాజ్‌నాథ్ సింగ్ పిలుపు
- అమెరికా రక్షణ మంత్రి హెగ్‌సెథ్‌తో సమావేశం
- భారత్ – అమెరికా డిఫెన్స్ ఫ్రేమ్‌వర్క్ ప్యాక్ట్‌పై సమీక్ష

న్యూఢిల్లీ, అక్టోబరు 28 (ప్రజాతీర్పు)

ఉగ్రవాదానికి మద్దతిచ్చే, ఉగ్రవాదులకు శిక్షణిచ్చే, సంస్థలకు నిధులు అందించే దేశాల విషయంలో అంతర్జాతీయ సమాజం రాజీలేకుండా, కఠినంగా వ్యవహరించాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. అమెరికా రక్షణ శాఖ మంత్రి పీటర్ హెగ్‌సెథ్‌తో బుధవారం జరిగిన సమావేశాల అనంతరం ఆయన ఒక ప్రకటన

-2వ పేజీలో



రైతులు కన్నీళ్లు పెడుతుంటే మూసీలో మూటల వేటా..?

- ఆ పన్నాగాన్ని అడ్డుకునే వరకు భారాస పోరాటం: కేటీఆర్

హైదరాబాద్, అక్టోబరు 28 (ప్రజాతీర్పు)

ఒకవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ తెచ్చిన కరవు విలయ తాండవం చేస్తుంటే.. మూసీ సుందరీకరణ పేరిట రూ.లక్షన్నర కోట్ల దోపిడీకి సీఎం రేవంత్‌రెడ్డి స్కెచ్ వేయడం సిగ్గుచేటని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ధ్వజమెత్తారు. రైతులు కరవులో నిండా మునిగి కన్నీళ్లు పెడుతుంటే.. ముఖ్యమంత్రి మాత్రం మూసీలో మూటల వేట సాగిస్తున్నారని దుయ్యబట్టారు. మూసీ సుందరీకరణ ముసుగులో లక్షల కుటుంబాల ఇళ్లు కూల్చి రియల్ ఎస్టేట్ దందా చేయాలనే రేవంత్ ప్రయత్నాన్ని అడ్డుకునే వరకూ భారాస పోరాటం కొనసాగుతుందన్నారు. మాజీ మంత్రి సబితారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, రాజేంద్రనగర్ భారాస ఇన్‌ఛార్జ్ కార్తీక్‌రెడ్డిలు మూసీ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకుండా పోలీసులు బుధవారం ఉదయం అడ్డుకున్నారు. సబితాఇంద్రారెడ్డిని హౌస్ అరెస్టు చేయగా.. మిగతా నేతల్ని అరెస్టు చేసి

-2వ పేజీలో

హైదరాబాద్‌లో

నీటి సమస్య రావొద్దు



- ఎస్టీపీలన్నీ వంద శాతం పనిచేయాల్సిందే
- నిర్మాణ రంగంలో ట్రీటెడ్ వాటర్ రూల్ తప్పనిసరి
- డేటా సెంటర్లకూ శుద్ధి జలమే ఇవ్వాలి
- అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- తాగు నీటి సరఫరా, ఎస్టీపీలపై ఉన్నతస్థాయి సమీక్ష

హైదరాబాద్,, అక్టోబరు 28 (ప్రజాతీర్పు)

: హైదరాబాద్‌లో ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి ఎద్దడి తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తాగునీటి సరఫరా విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, రిజర్వాయర్లలో నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.తాజా వార్తలు సేవకోర్ ఏరియా తాగునీటి సరఫరా, ఎస్టీపీల నిర్మాణం, శుద్ధి చేసిన నీటి వినియోగంపై బుధవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ సెంటర్‌లో సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఎల్ నినో ప్రభావం, భవిష్యత్తు సవాళ్లను

-2వ పేజీలో



గిన్నిస్ రికార్డు సాధించిన రామస్వామికి హరీష్‌రావు భినందనలు

సిద్దిపేట, అక్టోబరు 28 (ప్రజాతీర్పు)

అంతర్జాతీయ స్థాయిలో సిద్దిపేట ఖ్యాతిని చాటిన సందిరి రామస్వామిని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు అభినందించారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో రామస్వామికి చోటు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం రామస్వామి సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీష్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. దీంతో హరీష్‌రావు ఆయనను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఇటీవల చెన్నైలో వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ (డబ్ల్యూకేఎంఏ) ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఒకేసారి అత్యధిక మంది కరాటే చాప్స్ ప్రదర్శించగా, మొత్తం 810 మంది పాల్గొన్నారు. ఈ

-2వ పేజీలో

కరువును ఎదుర్కొంటాం



- హైదరాబాద్‌లో మూడు రోజులకోసారి నీటి సరఫరా ఉండొచ్చు
- బియ్యం నిల్వలు 2027 అక్టోబర్ వరకు సరిపోతాయి..
- డిప్యూటీ సీఎం భట్టి అధ్యక్షతన సచివాలయంలో అఖిలపక్ష భేటీ

హైదరాబాద్, అక్టోబరు 28 (ప్రజాతీర్పు)

ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడబోయే కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్టు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. కరువులో ప్రజలు, పశువులు, పంటలు కాపాడుకునేందుకు అవసరమైన చర్యలన్నీ చేపడతామని, ఉపాధి కల్పనకు ప్రాధాన్యమిస్తామని తెలిపింది. లభ్యతను బట్టి సాగు కోసం నీటిని విడుదల చేస్తామని, అవసరమైతే జలాశయాల డెడ్ స్టోరేజీల నుంచి కూడా తాగునీటి కోసం

-2వ పేజీలో

ఉగ్రవాదానికి మద్దతిచ్చే దేశాలపై కఠిన వైఖరి

(మొదటి పేజీ తరువాయి)

విడుదల చేశారు. భారత్ -- అమెరికల రక్షణ ఒప్పందానికి పదేళ్లు అయిన సందర్భంగా ఇద్దరు మంత్రులు ఫిలిప్పీన్స్‌లోని సీబూలో దీనిపై సమీక్ష నిర్వహించారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు భారత్ చేస్తున్న ప్రయత్నాలకు అమెరికా అండగా ఉంటుందని, పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తుందని ఈ సందర్భంగా ఆ దేశ మంత్రి హెగ్‌సెథ్ భరోసా ఇచ్చినట్లు భారత్ తెలిపింది. హెగ్‌సెథ్‌తో చర్చలు బాగా జరిగినట్లు రాజ్‌నాథ్ సింగ్ తన ఎక్స్ పోస్టులోనూ ప్రకటించారు. "పదేళ్ల భారత్--అమెరికా డిఫెన్స్ ఫ్రేమ్ వర్క్ ఒప్పందాన్ని సమీక్షించాం. మిలటరీ టెక్నాలజీల విషయంలో వ్యూహాత్మక మేళవింపును ప్రోత్సహిస్తున్నాం. సమాచార మారి?పడి, ఇరుదేశాలు కలిసికట్టుగా రక్షణ ఉత్పత్తుల తయారీ చేపట్టడం వంటి అంశాలు చర్చకు వచ్చాయి. "ఇరుదేశాల భాగస్వామ్యం ఇండో--పసిఫిక్ ప్రాంతంలో స్వేచ్ఛాయుతమైన, సురక్షితమైన పరిస్థితులు కొనసాగేందుకు మూలస్తంభంగా ఉపయోగపడుతుంది" అని భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. అమెరికా రక్షణ మంత్రి హెగ్‌సెథ్ మాట్లాడుతూ, "భారత రక్షణ మంత్రి సింగ్‌తో అద్భుతమైన సమావేశం జరిగింది. మా ప్రధాన రక్షణ డిఫెన్స్ ఫ్రేమ్ వర్క్ సమీక్షే. ఇరుదేశాల మధ్య సహకారాన్ని బలోపేతం చేసుకునే మార్గాలపై చర్చించాం," అని పేర్కొన్నారు. "నాయకులు ఇద్దరూ 10 ఏళ్ల భారత్--అమెరికా డిఫెన్స్ ఫ్రేమ్‌వర్క్ ఒప్పందం పురోగతిని సమీక్షించారు. రక్షణ సంబంధాలను ముందుకు తీసుకెళ్లాలని తీర్మానించారు" అని రక్షణ మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో తెలిపింది. నావికాదళ సహకారాన్ని మరింత విస్తరించడం, రక్షణ ఉత్పత్తుల సరఫరా వ్యవస్థలను సమీకృతం చేయడం ద్వారా రక్షణ రంగ సహకారాన్ని మరింత ఎక్కువ చేయడం వంటి అంశాలపై చర్చ జరిగింది," అని తెలిపింది.

ఆస్ట్రేలియా ఉప ప్రధానితో సమావేశం

భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆస్ట్రేలియా ఉప ప్రధానమంత్రి రిచర్డ్ మార్లెస్‌తో కూడా సమావేశమయ్యారు."ద్వైపాక్షిక రక్షణ సహకారాన్ని సమీక్షించడం, ప్రాంతీయ భద్రతా సవాళ్లను ఎదుర్కోవడం వంటి అంశాలపై ఫలవంతమైన చర్చలు జరిగాయి. స్వేచ్ఛాయుతమైన, సురక్షితమైన ఇండో--పసిఫిక్ కోసం ఆస్ట్రేలియాతో ఉన్న సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యానికి భారత్ అధిక ప్రాధాన్యత ఇస్తుంది," అని తెలిపారు.

కరువును ఎదుర్కొంటాం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుంటామని స్పష్టం చేసింది. కరువులో పేదలకు ఆకలి సమస్య రాకుండా చర్యలు చేపడతామని, వచ్చే ఏడాది అక్టోబర్ వరకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరాకు అవసరమైన బియ్యం అందుబాటులో ఉన్నాయని తెలిపింది.బుధవారం సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నేతలకు ప్రభుత్వం ఈ మేరకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా, దేశంలో, రాష్ట్రంలో వర్షపాతం పరిస్థితిని, రాష్ట్ర ప్రాజెక్టుల్లో నీటి నిల్వలను వివరించింది. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో విద్యుత్‌కు ఏర్పడిన డిమాండ్‌ను ప్రస్తావించడంతో పాటు ప్రభుత్వ శాఖల వారీగా తీసుకుంటున్న చర్యలను వెల్లడించింది.

ప్రపంచ పరిస్థితి ఇదీ..

2026--27లో ఎల్‌నినో ప్రభావం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 100 దేశాల్లో సాధారణ పరిస్థితులకు భిన్నమైన వర్షపాతం నమోదైంది. తద్వారా ఆయా ప్రాంతాల్లో కరువులు, వరదలు, వడగాలులు, రుతుపవనాల అస్థిరత, వ్యవసాయ దిగుబడుల తగ్గుదల లాంటి సమస్యలు వస్తాయి. జింబాబ్వే, జాంబియా, మలావి, మొజాంబిక్ లాంటి దక్షిణాఫ్రికా దేశాలు, దక్షిణాసియా, పశ్?చిమ ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల్లో ప్రతికూల ప్రభావం వలన వ్యవసాయం, ఆహార భద్రత దెబ్బతినే అవకాశముంది.

దేశంలో ఇలా..

భారత వాతావరణ శాఖ అంచనాల ప్రకారం నైరుతి సీజన్‌లో సాధారణ వర్షపాతం 868.6 మిల్లీమీటర్లు కాగా, 12.6 శాతం తక్కువగా 759.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. దీంతో పలు రాష్ట్రాల్లో పంటల ఎదుగుదల, వ్యవసాయ ఉత్పాదకత, నేలలో తేమ, భూగర్భ జలాల పునరుద్ధరణ, జలాశయాల్లో నీటి నిల్వలు, తాగునీటి లభ్యతకు ప్రతికూల అవకాశాలు ఏర్పడ్డాయి. ఆంధ్రప్రదేశ్‌లో 21 జిల్లాల్లోని 388 మండలాలు కరువు ప్రభావానికి గురయ్యాయి. తమిళనాడులో కొన్ని ప్రాంతాల్లో నీటి లభ్యతపై ఆందోళన నెలకొంది. కర్ణాటకలోని పలు ప్రాంతాల్లో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. మహారాష్ట్రలోని మొత్తం 358 తాలూకాల్లో 265 తాలూకాలు కరువు ప్రభావానికి గురయ్యాయి. కేరళలో నీటి లభ్యత, వ్యవసాయ పరిస్థితులపై ఆందోళన పెరిగింది.

తెలంగాణలో..

రాష్ట్రంలో సాధారణం కంటే 25 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. 2026, జూన్ 1 నుంచి అక్టోబర్ 28 వరకు కురవాల్సిన 826.2 మిల్లీమీటర్ల వర్షపాతానికి గాను కేవలం 619.8 మిల్లీమీటర్లు మాత్రమే నమోదైంది. అక్టోబర్‌లో ఇప్పటివరకు ఒక్క వర్షపు రోజు కూడా నమోదు కాలేదు. తద్వారా సాధారణం కంటే నీటి నిల్వలు 62 శాతం తక్కువయ్యాయి. సాధారణ పరిస్థితుల్లో ఈ సమయానికి 470.2 టీఎంసీల నీటి నిల్వ ఉండాల్సి ఉంటే ఇప్పుడు కేవలం 179.6 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉంది. 2025 ఖరీఫ్ సీజన్‌లో 139.28 లక్షల ఎకరాల్లో పంటల సాగు జరిగితే, 2026 ఖరీఫ్ సీజన్‌లో 126.06 లక్షల ఎకరాల్లో మాత్రమే సాగు జరిగింది. ఇందులోనూ 18.6 శాతం అంటే 23.40 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. 621 మండలాల్లో కరువు పరిస్థితి అత్యంత తీవ్రంగా, తీవ్రంగా, మోస్తరుగా ఉంది. సింగూరు ప్రాజెక్టు నిల్వలు 10.73 శాతానికి తగ్గిపోయాయి. మొత్తం 29.91 టీఎంసీల సామర్థ్యానికి గాను కేవలం 3.21 టీఎంసీలు మాత్రమే నీరు అందుబాటులో ఉంది. ఈ నిల్వలు డిసెంబర్ 10 వరకు మాత్రమే సరిపోతాయి. ఇక ఈ ఏడాది చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా గరిష్ట విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఈనెల 16వ తేదీన ఏకంగా 20,018 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. అన్ని పరిస్థితులను అంచనా వేసి రాష్ట్రంలోని 365 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాల్సి వచ్?చంది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

శాఖల వారీగా చేపడుతున్న చర్యలివే..

వ్యవసాయ శాఖ

రాష్ట్రంలో 23.40 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో పత్తి (15.88 లక్షులు), వరి (4.79 లక్షలు), కందులు (1.58 లక్షలు), మొక్కజొన్న (0.70 లుక్షులు), మిరప (0.14 లక్షల) ఉన్నాయి. రైతులను ఆదుకునేందుకు అనేక చర్యలు చేపడుతున్నాం. రైతు భరోసా కింద ఈ సీజన్‌లో ఇప్పటికే 70.40 లక్షల మంది రైతులకు రూ.8,759.60 కోట్లు చెల్లించాం. పప్పుధాన్యాలు, నూనెగింజలు, పత్తి, పచ్చి రొట్ట విత్తనాలను సబ్సిడీలపై పంపిణీ చేశాం. ప్రత్యేక ఎల్‌నినో వ్యవసాయ కార్యాచరణ ప్రణాళికను రూపొందించాం. రైతు వేదికలు, గ్రామసభలు, వాట్సాప్ గ్రూపుల ద్వారా రైతులకు సూచనలివ్వడం ద్వారా అవగాహన కలి?పస్తున్నాం.

పశుసంవర్ధక శాఖ

వర్షపాతం లోటు కారణంగా పశువులకు గ్రాసంతో పాటు నీటి లభ్యత తగ్గుతోంది. ఎండు పశుగ్రాసం ధర రూ. 600 నుంచి రూ.900కు పెరిగింది. ఈ పశుగ్రాస కొరతను నివారించేందుకు గాను సామూహిక, వ్యక్తిగత సాగు కోసం 2,044 మెట్రిక్ టన్నుల పశుగ్రాస విత్తనాలు, 1,600 చాప్ కట్టర్లు, 4.65 లక్షల పాలిచ్చే పశువులకు మినరల్ మిక్చర్ అందుబాటులో ఉంచుతున్నాం. ఇప్పటికే ఉన్న 4,600 నీటి తొట్టెలకు మరమ్మతులు చేయడంతో పాటు అదనంగా 9,989 తొట్టెలు ఏర్పాటు చేస్తున్నాం.

సాగునీటి శాఖ

రాష్ట్రంలో నీటి నిల్వలు అత్యంత తక్కువగా ఉన్నాయి. తద్వారా 30.56 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు. అందుబాటులో ఉన్న నీటిని బట్టి దాదాపు 7 లక్షల ఎకరాలకు అవసరమైన 47 టీఎంసీల నీటిని విడుదల చేయాలని ప్రతిపాదిస్తున్నాం. వచ్చే ఏడాది జూలై వరకు తాగునీటిని రిజర్వు చేయడంతో పాటు సాగునీటి విడుదలను వాయిదా వేయడం, ఆరుతడి పంటలకు కూడా మిగులు నీరు ఉంటేనే నీటిని విడుదల చేయడం, చెరువులు, ఇతర జలవనరుల పునరుద్ధరణ పనులు చేపట్టడం లాంటి చర్యలు తీసుకుంటున్నాం.

భూగర్భ జలశాఖ

ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వచ్చే ఏడాది జూన్ వరకు లోటు వర్షపాతం ఏర్పడే అవకాశముంది. భూగర్భ జలాలు తగ్గుతున్న నేపథ్యంలో వరి, చెరుకు లాంటి అధికనీటి పంటల సాగును వీలైనంత నివారించాలి. తక్కువ నీటితో పండే పప్పుధాన్యాలు, కూరగాయలు, ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యమివ్వాలి. భూగర్భ జలాలను పొదుపుగా, సమర్థవంతంగా వినియోగించుకోవాలి.

పౌరసరఫరాల శాఖ

రాష్ట్రంలో ప్రజా పంపిణీతో పాటు ఇతర సంక్షేమ పథకాలకు గాను నెలకు 2.38, ఏడాదికి 28.56 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం. గోదాముల్లో ఇప్పటికే 10.17 ఎల్ఎంటీలున్నాయి. మిల్లర్ల వద్ద 27.13 ఎల్ఎంటీలు, వడ్ల నుంచి రావాల్సిన 18.18 ఎల్ఎంటీలు కలిపితే 28.35 ఎల్ఎంటీల బియ్యం ఉంటాయి. ఈ నిల్వలు 2027 అక్టోబర్ వరకు సరిపోతాయి.

గ్రామీణ నీటి సరఫరా

ఈ పరిస్థితుల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా, చివరి ప్రత్యామ్నాయంగా మాత్రమే కొత్త బోర్‌వెల్స్‌కు అనుమతి, చేతి పంపులు, బావులు, స్థానిక నీటి పథకాలు పనిచేసేలా చూడడం, అవసరాన్ని బట్టి అత్యవసర పంపులతో జలాశయాల్లోని డెడ్‌స్టోరేజీ నీటిని తీసుకోవడం, బావులను అద్దెకు తీసుకోవడం లాంటి చర్యలు తీసుకోవాలి. నీటి సరఫరా వ్యవస్థల పనితీరును మెరుగుపరిచేందుకు గాను ఈ ఏడాది నవంబర్ 15 నుంచి 31 డిసెంబర్ వరకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టనున్నాం.

హైదరాబాద్ నీటి సరఫరా

సింగూరు జలాశయంలో నీటి లభ్యత లేని కారణంగా సాధారణ నీటి ప్రవాహాలు పునరుద్ధరించేంత వరకు హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాలకు మూడు రోజులకు ఒకసారి నీరు సరఫరా చేయాల్సి రావచ్చు. ఇందుకు ప్రత్యామ్నాయ సరఫరా అవసరం ఏర్పడింది. గోదావరి నుంచి 40, కృష్ణా నీటి సరఫరా సర్దుబాటు, అదనపు పంపింగ్ ద్వారా 15, ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాల వద్ద అదనపు ఫిల్టరేషన్ ద్వారా 5 ఎంజీడీలు (రోజుకు మిలియన్ గ్యాలన్లు) కలిపి మొత్తం 60 ఎంజీడీల తాగునీటి సరఫరాకు ప్రతిపాదించాం.

ఉపాధి హామీ (వీబీజీ రామ్‌జీ)

ప్రతి గ్రామ పంచాయతీ లేదా ఆవాసం పరిధిలో 200 శాతం పనుల జాబితాను సిద్ధం చేయాలి. ఇప్పటికే ఉన్న 9.1 లక్షల పనులతో పాటు 8 లక్షల అదనపు పనులను గుర్తించాం. వ్యవసాయ కుంటలు, సోక్ పిట్లు, ఇంకుడు గుంతలు, బోర్‌వెల్స్ రీచార్జ్, పశువుల నీటి తొట్టెలు, పశు గ్రాస సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి. పశువులు, మేకలు, కోళ్ల షెడ్లు, కూరగాయల పందిళ్లు, నర్సరీలు వంటి జీవనోపాధి ఆస్తుల కల్పనను కూడా ప్రోత్సహిస్తాం. విద్యుత్ శాఖ: గత మూడు నెలల కాలంలో మొత్తం 1,263 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత నమోదైంది. అసాధారణంగా పెరిగే డిమాండ్ నిర్వహిస్తూనే నిరంతర విద్యుత్ సరఫరా చేస్తాం. ఉదయం, సాయంత్రం వేళల్లో, నీటి పంపింగ్‌కు అవసరమైన విద్యుత్‌పై దృష్టి పెడతాం. వైద్య, ఆరోగ్య శాఖ: వేడి వాతావరణం నుంచి ప్రజలకు రక్షణ సూచనలు, శరీరంలో నీరు, లవణాల లోటు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రచారం చేయాలి. పని స్థలాల్లో నీడ కలి?పంచాలి. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల మధ్య కఠిన పనులు చేయొద్దు. అన్ని ప్రాథమిక ఆరోగ కేంద్రాల్లో జింక్, ఐవీ ఫ్లూయిడ్స్, క్లోరిన్ మాత్రలు అందుబాటులో ఉంచాలి. విరేచనాలు, జ్వరాల కేసులు పెరగకుండా వ్యాధుల పర్యవేక్షణను వారానికోసారి సమీక్షించడం, రోజువారీ నివేదికలు తెప్పించడం, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలను సమర్థంగా వినియోగించుకోవడం, ఓఆర్ఎస్ కేంద్రాల ఏర్పాటు లాంటి చర్యలు చేపట్టాలి. విపత్తు నిర్వహణ శాఖలోని రాష్ట్ర స్థాయి వార్ రూమ్ తక్షణ సమన్వయానికి సహాయపడడంతో పాటు ఎల్‌నినో ఫిర్యాదుల కోసం 112 టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుంది.

హైదరాబాద్‌లో నీటి సమస్య రావొద్దు

(మొదటి పేజీ తరువాయి)



దృష్టిలో ఉంచుకుని క్యూర్ ఏరియాలోని మురుగు నీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీలు) వంద శాతం సామర్థ్యంతో పనిచేసేలా చూడాలన్నారు. శుద్ధి చేసిన నీటిని సచివాలయం, సీఎంవో, ఔటర్ రింగ్ రోడ్డు, మెట్రో రైల్, పబ్లిక్ పార్కులు, రహదారుల శుభ్రతకు వినియోగించాలని సూచించారు. భవన నిర్మాణ రంగంలో శుద్ధి చేసిన నీటినే వాడేలా నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, నగరంలో వేగంగా విస్తరిస్తున్న డేటా సెంటర్ల అవసరాలకు సైతం ట్రీటెడ్ వాటర్‌నే సరఫరా చేయాలని సీఎం స్పష్టం చేశారు. ప్రైవేట్ ఎస్టీపీల ఏర్పాటును ప్రోత్సహించడంతో పాటు, వీటి నిర్వహణకు సోలార్ విద్యుత్ వినియోగంపై కసరత్తు చేయాలని రెడ్కో అధికారులను సీఎం ఆదేశించారు.

నీటి నాణ్యతలో రాజీ పడొద్దు

నీటి నాణ్యత విషయంలో ఏ మాత్రం రాజీ పడొద్దని, ఎస్టీపీల్లో నీటి శుద్ధికి అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలు పాటించాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ప్రతి మురుగు నీటి శుద్ధి కేంద్రం వద్ద ప్రత్యేక అధికారిని నియమించాలని, అన్ని ప్లాంట్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానించి నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. 'హైడ్రా' కూడా ప్లాంట్ల పనితీరును ఎప్పటికిప్పుడు పర్యవేక్షిస్తుండాలని సూచించారు. శుద్ధి జలాలను సరఫరా చేసే ట్యాంకర్లకు ట్రాకింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఆదేశాలను నవంబర్ 1నుంచి తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.

26 ఎస్టీపీల ద్వారా శుద్ధి జలాలు

హైదరాబాద్‌లో ప్రస్తుతం 26 ఎస్టీపీల ద్వారా శుద్ధి చేసిన జలాలను గ్రీన్ ట్యాంకర్లతో పంపిణీ చేస్తున్నట్లు జలమండలి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ నీటిని ఉచితంగా అందిస్తున్నామని, వినియోగదారుల నుంచి కేవలం రవాణా చార్జీలు మాత్రమే వసూలు చేస్తున్నట్లు తెలిపారు. సమీక్ష సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎంఓ కార్యదర్శి మాణిక్‌రాజ్, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, టీజీఎస్పీడీసీఎల్ ఎండీ జితేష్ వి.పాటిల్, కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి రవి, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ముకుందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



టాటాపై రాహుల్ x సీతారామన్

- కుట్రపూరితంగా ధ్వంసం చేస్తున్నారన్న కాంగ్రెస్ అగ్ర నేత
- పారిశ్రామికవేత్తలను విష ప్రచారంలోకి లాగుతున్నారు: కేంద్ర మంత్రి

టాటా గ్రూపులో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలపై బుధవారం కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ల మధ్య సోషల్ మీడియా వేదికగా మాటల యుద్ధం సాగింది. కుట్ర పూరితంగా టాటా గ్రూపును ధ్వంసం చేస్తున్నారని రాహుల్ ఆరోపించగా.. వాణిజ్య, చట్టపర అంశాలకు నేర ముద్ర వేసి రాజకీయాలు చేయటం సరికాదని సీతారామన్ ఎదురుదాడి చేశారు. "దేశంలో ఏ వ్యాపారీ టాటా వివాదంపై ఒక్క మాటా మాట్లాడటానికి ధైర్యం చేయడం లేదు. ఇంకెంత కాలం మీరు మౌనంగా ఉంటారు. మిమ్మల్ని గుప్పిట్లోకి తెచ్చుకునే వరకూ మాట్లాడరా" అని బుధవారం సామాజిక మాధ్యమాల వేదికగా రాహుల్ ప్రశ్నించారు. "మీకు ధైర్యం లేకపోయినా మాకుంది. ఈ విషయంలో మేం న్యాయం చేస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. భారత వ్యాపార రంగం ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాల ఆటబొమ్మ కాదని స్పష్టం చేశారు.రాహుల్ గాంధీ వ్యాఖ్యలను నిర్మలా సీతారామన్ ఖండించారు. విష ప్రచారం చేయడానికి తనతో కలిసేలా వ్యాపారులను ఆయన బెదిరిస్తున్నారని ఆరోపించారు. ప్రతి దానినీ రాజకీయం చేయడం మానుకోవాలని హితవు పలికారు. వాణిజ్య, చట్టపర అంశాలకు నేర ముద్ర వేయడం సరికాదని అభిప్రాయపడ్డారు. భారత పరిశ్రమల, పారిశ్రామిక వేత్తల విజయాలను రాహుల్ పదే పదే విమర్శిస్తున్నారని, మోదీ ప్రభుత్వం భారతీయ పరిశ్రమలను ఉద్యోగ సృష్టికర్తలుగా, ఆర్థిక వృద్ధి చోదకాలుగా పరిగణిస్తోందని పేర్కొన్నారు. సీతారామన్ వ్యాఖ్యలపై రాహుల్ తిరిగి స్పందించారు. టాటా ట్రస్ట్స్, టాటా సన్స్‌కు కేంద్ర హోం మంత్రి అమిత్ షా నివాసంలో ఆతిథ్యమివ్వాల్సినంత చట్టపరమైన, న్యాయపరమైన అంశం ఏముందని ప్రశ్నించారు. ఈ ఆటలో టాటాకు చెందిన ఏ ముక్కలు క్రోనీ నంబర్ 1కు దక్కబోతున్నాయని నిలదీశారు. "మీ ముగ్గురు నలుగురు సన్నిహితులు తప్ప దేశంలోని వ్యాపారులంతా మిమ్మల్ని ద్వేషిస్తున్నారు. వారిని రెచ్చగొట్టాల్సిన అవసరం లేదు" అని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ గెలిచింది ఎన్ని?

(మొదటి పేజీ తరువాయి)

సీట్లు గెలుచుకుందో ఊహించాలని నెటిజన్లను కోరారు. ఈ మేరకు బుధవారం 'ఎక్స్'లో పోస్టుచేశారు. ఈ ప్రశ్నకు మోనోకిల్‌తో ఆలోచిస్తున్న ముఖం ఉన్న ఎమోజీని జతచేశారు. మోనోకిల్ ద్వారా చూస్తున్న ముఖాన్ని సూచించే ఈ ఎమోజీని సాధారణంగా ఉత్సుకతను లేదా సందేహాన్ని తెలియజేయడానికి ఉపయోగిస్తారు. ఈ ఎన్నికలు బ్యాలెట్ పేపర్లతోనే జరిగాయని మోదీ గుర్తుచేశారు. ఎన్నికల్లో ఈవీఎంలను పూర్తిగా పక్కనపెట్టి, కేవలం బ్యాలెట్ పేపర్లతోనే నిర్వహించాలని కాంగ్రెస్‌తోపాటు ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈవీఎంల వల్ల బీజేపీ లాభపడుతోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. బ్యాలెట్ పేపర్లతోనే జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోరంగా ఓడిపోయిందని మోదీ పరోక్షంగా ఎద్దేవా చేశారు.

బటన్ అయినా, బ్యాలెట్ అయినా ఫలితం ఒక్కటే

ఎన్నికల్లో బ్యాలెట్ పత్రాలే కావాలని కోరుతున్న కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనం బుద్ధి చెప్పారని బీజేపీ నేతలు పేర్కొన్నారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కర్ణాటక ఎమ్మెల్సీ ఫలితాల గురించి ప్రస్తావించారు. "కర్ణాటకలో ఏం జరిగిందో చూడండి. బ్యాలెట్ పత్రాలను ఉపయోగించారు. బీజేపీ నాలుగు సీట్లనూ గెలుచుకుంది"అని వెల్లడించారు. "బ్యాలెట్ పేపర్ అయినా, ఈవీ ఎం అయినా ప్రజల ఎంపిక స్పష్టంగా ఉంది"అంటూ బీజేపీ 'ఎక్స్'లో పోస్టుచేసింది. "బటన్ అయినా, బ్యాలెట్ అయినా ఫలితం ఒక్కటే"అని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ పోస్టు చేశారు.

రైతులు కన్నీళ్లు పెడుతుంటే
మూసీలో మూటల వేటా..?

(మొదటి పేజీ తరువాయి)

వివిధ ఠాణాలకు తరలించారు. తమ నేతలను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు వేర్వేరు ప్రకటనల్లో ఖండించారు. మూసీ పరీవాహక ప్రాంతంలోని ప్రజల పక్షాన పోరాడుతున్న భారాస గొంతు నొక్కే ఇలాంటి కుట్రలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించే ప్రసక్తే లేదన్నారు.

ఎమర్జెన్సీ తరహా పాలన: హరీశ్‌రావు

ప్రతిపక్ష నేతలను నిర్బంధిస్తూ ఎమర్జెన్సీ తరహా పాలన సాగించడం సిగ్గుచేటని హరీశ్‌రావు అన్నారు. కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడం మానేసి, మూసీ ప్రక్షాళన పేరుతో రూ.లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామంటారా అని ప్రశ్నించారు. ఒకవైపు ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ.. మరోవైపు పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాల గొంతు ఎంతకాలం నొక్కుతారని ధ్వజమెత్తారు. మూసీ పునరుద్ధరణకు భారాస వ్యతిరేకం కాదని.. సీఎం రేవంత్‌రెడ్డి విధానాన్ని మాత్రమే తాము వ్యతిరేకిస్తున్నామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌తో కలిసి బుధవారం మీడియాతో మాట్లాడారు.

మూసీ నిధుల్ని రైతు సంక్షేమానికి వినియోగించాలి: సబితాఇంద్రారెడ్డి

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులను నిర్బంధిస్తున్న తీరు ఎమర్జెన్సీని తలపిస్తోందని సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులతో రైతులు ఆందోళన చెందుతున్నా ప్రభుత్వం నుంచి సరైన భరోసా లభించడంలేదని విమర్శించారు. ఒకవైపు పంటలు వేయవద్దని చెబుతూ, మరోవైపు మూసీ ప్రాజెక్టుకు భారీగా ఖర్చుచేస్తామని ప్రకటించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ నిధుల్లో కొంత మొత్తాన్ని రైతుల సంక్షేమానికి వినియోగించాలని సూచించారు.

గిన్నిస్ రికార్డు సాధించిన రామస్వామికి హరీష్‌రావు భినందనలు

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమంలో సిద్దిపేటకు చెందిన సందిరి రామస్వామి పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గుర్తింపు పొందడం విశేషం. రామస్వామి సాధించిన ఈ ఘనత సిద్దిపేటకు గర్వకారణమని హరీష్‌రావు పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ భవిష్యత్తులో మరిన్ని రికార్డులు సాధించాలని ఆకాంక్షించారు. అంతర్జాతీయ స్థాయిలో సిద్దిపేటకు మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆయన సూచించారు.

రాష్ట్ర స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థి

కరీంనగర్ టౌన్, అక్టోబరు 28, (ప్రజా తీర్పు)



కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల విద్యార్థి పి శ్రీహాస్ రాష్ట్ర స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో నిర్వహించిన జోనల్ స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలలో పి శ్రీహాస్ అండర్-15 విభాగంలో ప్రతిభ కనబరిచి వచ్చేనెల 10, 11, 12 తేదీలలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని తెలిపారు. ఈ సందర్భంగా విజేతకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి జాతీయస్థాయి పోటీలలోను అద్భుతమైన క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సన్న బియ్యం ధరలకు రెక్కలు!

- కృత్రిమ కొరత సృష్టించి ప్రజలను దోచుకుంటున్న వైనం.
- అక్రమ నిల్వదారులపై చర్యలు తీసుకోవాలి,కన్స్యూమర్స్ కౌన్సిల్ అధ్యక్షులు పాష సయ్యద్.

(పాష సయ్యద్, వేములవాడ, ప్రజాతీర్పు) అక్టోబర్ 28



రాష్ట్రంలో సన్న బియ్యం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. కిలో సన్న బియ్యం ధర దాదాపు రూ.100కు చేరడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి అధికంగా ఉన్నప్పటికీ బియ్యం ధరలు పెరగడంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది వ్యాపారులు బియ్యాన్ని నిల్వ ఉంచి, ఎల్‌నినో ప్రభావాన్ని కారణంగా చూపుతూ కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇప్పటికే ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోంది. ఈ పరిస్థితిపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని కన్స్యూమర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు పాష సయ్యద్ డిమాండ్ చేశారు. బియ్యం నిల్వలు, మార్కెట్‌లో సరఫరా, విక్రయ ధరలపై అధికారులు సమగ్రంగా తనిఖీలు నిర్వహించాలని కోరారు. కృత్రిమ కొరత సృష్టిస్తూ వినియోగదారులను ఇబ్బందులకు గురిచేసే వ్యాపారులను గుర్తించి, అక్రమాలకు పాల్పడినట్లు నిర్ధారణ అయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన బియ్యం లభించేలా ప్రభుత్వం, సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని పాష సయ్యద్ కోరారు.



అర్నబ్ తుపాను ప్రభావంతో గజగజ వణుకుతున్న ప్రజలు...

- అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు...
- మరి ముఖ్యంగా చంటిపిల్లలు, వృద్ధులు బయటకు రావద్దు

కురవి అక్టోబర్ 28(ప్రజా తీర్పు విలేఖరి)

అర్నబ్ తుఫాన్ తెలంగాణ వ్యాప్తంగా విస్తరిస్తోంది.తుపాను ప్రభావంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలో ప్రభావం చూపింది. భారీ వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది.ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. మిగతా జిల్లాల్లో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. అర్నబ్ తుపాను నేపథ్యంలో ప్రతికూల వాతావరణం నేపథ్యంలో ఎవరు బయటకు రావద్దు అని అధికారులు తెలిపారు.



టేకులపల్లిని కరువు మండలంగా ప్రకటించాలి

- ఎల్‌నినో ప్రభావంతో పంటలకు నష్టం.. ఉన్నతాధికారులు పరిశీలించాలి: బీఆర్ఎస్ నాయకులు

(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) అక్టోబర్ 28

టేకులపల్లి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని టేకులపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని బీఆర్ఎస్ నాయకుడు లక్కినేని సురేందర్ రావు డిమాండ్ చేశారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొంటున్నప్పటికీ టేకులపల్లి మండలాన్ని కరువు మండలాల జాబితాలో చేర్చకపోవడం దారుణమని అన్నారు. మండలంలో నెలకొన్న వ్యవసాయ పరిస్థితులనుఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కరువు మండలాల ఎంపికపై వ్యవసాయ శాఖ అధికారులను ప్రశ్నించగా, శాటిలైట్ ఆధారంగా మండలాలను గుర్తించినట్లు తెలిపారని పేర్కొన్నారు. అయితే టేకులపల్లి మండలంలోని వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని, మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బొమ్మెర్ల వరప్రసాద్, భూక్య దల్ సింగ్ నాయక్, బర్మావత్ శివకృష్ణ, ఆమెద రేణుక, కుమ్మరి కిరణ్, తేజావత్ రవి, మౌలానా, రవి నాగభూషణం, పూజారి వెంకట్, బుర్రి వెంకట్ పాల్గొన్నారు.

కూల్చివేత ఓ డ్రామానా..? మళ్లీ నిర్మాణం ఎలా..?





- ఉన్నోడికి ఓ న్యాయం.. లేనోడికి మరో న్యాయమా..?
- గాయత్రి హిల్స్‌లో మాత్రం నిర్మాణ పనులు!
- టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై స్థానికుల ప్రశ్నల వర్షం.
- కత్తి వెంకట్ రెడ్డి, సెటిలర్స్ ఫోరం సభ్యుల ఫిర్యాదుతో గతంలో తొలగింపు.
- అనుమతులు ఉన్నాయా..? లేక అధికారుల ఉదాసీనతే కారణమా..?

మేడిపల్లి , అక్టోబర్ 28 ప్రజాతీర్పు):

ఒకచోట భారీ షెడ్‌ను కూల్చివేస్తున్న మున్సిపల్ అధికారులు.. మరోచోట గతంలో తొలగించిన షెడ్ నిర్మాణ పనులు మళ్లీ కొనసాగుతున్నా ఎందుకు స్పందించడం లేదన్న ప్రశ్నలు బోడుప్పల్ సర్కిల్ పరిధిలో వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాల విషయంలో అధికారుల చర్యలు అందరికీ ఒకేలా ఉంటున్నాయా..? లేక ఉన్నోడికి ఒక న్యాయం.. లేనోడికి మరో న్యాయం అన్న చందంగా వ్యవహరిస్తున్నారా..? అంటూ స్థానికులు నిలదీస్తున్నారు. గాయత్రి హిల్స్ కాలనీలో గత నెలలో తొలగించిన భారీ షెడ్ నిర్మాణం తిరిగి ప్రారంభం కావడం, మరోవైపు రాజశేఖర్ కాలనీ కమాన్ ఎదురుగా నిర్మిస్తున్న భారీ షెడ్‌ను అధికారులు కూల్చివేయడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని భారీ షెడ్ల నిర్మాణాలపై సమగ్ర తనిఖీలు చేపట్టాలని సెటిలర్స్ ఫోరం సభ్యులు, స్థానికులు కోరుతున్నారు. ముఖ్యంగా గాయత్రి హిల్స్‌లో గతంలో తొలగించిన నిర్మాణానికి సంబంధించిన రికార్డులు, ప్రస్తుతం కొనసాగుతున్న పనుల అనుమతులను పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు. రాజశేఖర్ కాలనీ కమాన్ ఎదురుగా షెడ్ కూల్చివేతకు దారితీసిన కారణాలను కూడా వెల్లడించాలని కోరుతున్నారు. ఒకే సర్కిల్ పరిధిలో రెండు నిర్మాణాల విషయంలో భిన్నమైన పరిస్థితులు కనిపిస్తుండటంతో మున్సిపల్ అధికారుల చర్యలపై ప్రజల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందేహాలకు తెరదించాల్సిన బాధ్యత టౌన్ ప్లానింగ్ అధికారులపైనే ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. గాయత్రి హిల్స్‌లో పునఃప్రారంభమైన షెడ్ నిర్మాణం చట్టబద్ధమైనదా..? కాదా..? అన్న విషయంపై అధికారులు స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మరి బోడుప్పల్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ ప్రశ్నలకు సమాధానం ఇస్తారా..? రెండు నిర్మాణాలకు సంబంధించిన అనుమతుల వివరాలను వెల్లడిస్తారా..? లేక మౌనంగానే ఉంటారా..? అన్నది వేచి చూడాల్సిందే!



విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధే లక్ష్యం.. సీఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం ప్రారంభం

- సుభాష్ నగర్ హనుమాన్ రోడ్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 28

కరీంనగర్ నగరంలోని సుభాష్ నగర్ హనుమాన్ రోడ్‌లో ఉన్న ప్రభుత్వ హైస్కూల్, ప్రైమరీ స్కూల్‌లలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని 26వ డివిజన్ కార్పొరేటర్, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ ప్రారంభించారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారం అందిస్తూ, వారి విద్యాభ్యాసానికి తోడ్పాటు అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి అంజన్ కుమార్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. హరే రామ హరే కృష్ణ స్వచ్ఛంద సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న సీఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని కరీంనగర్‌లో ప్రారంభించడం సంతోషకరమని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని భవిష్యత్తులో రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. తల్లిదండ్రుల కలలను సాకారం చేస్తూ, ఆరోగ్యంగా ఉంటూ చదువుతో పాటు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయుడు లక్ష్మీపతి, ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయుడు కృష్ణమాచారి, ఇతర ఉపాధ్యాయులు, స్థానిక మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



టేకులపల్లి లో ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు!

(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) అక్టోబర్ 28

మండల కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకల్లో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం ఉమా--సురేందర్ పాల్గొని తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధిస్తూ, ప్రజలకు మరింత సేవ చేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్కినేని శ్యామ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్, పోశాలు, రెడ్యానాయక్,భద్రు, మధురెడ్డి,సరిత,వీరభద్రం, శివలక్ష్మయ్య,కృష్ణర్జునరావు,సర్దారబానోత్ .రవి. కోరంహనుమంతు, ఈశ్వర్, రమేష్, దేవ్ సింగ్, చెన్నయ్య, బొడ్డు అశోక్,నగేష్, కుమార్, లాలు, ఇస్లావత్ గణేష్, సాయి, శేఖర్, సైదులు, బానోత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫామ్ 6, 7, 8లను మార్చలేరు ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు స్పష్టీకరణ

ఓటర్ల నమోదు, పేర్ల తొలగింపు, చిరునామా మార్పులకు సంబంధించిన ఫామ్-6, 7, 8లను ఎన్నికల సంఘం ఇష్టానుసారంగా మార్చడానికి వీల్లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఢిల్లీలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సమీక్ష (సర్) ప్రక్రియపై బుధవారం విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. ఇప్పటికే ఓటర్ల జాబితాలో పేర్లున్న వారిని ముసాయిదా జాబితా నుంచి తొలగిస్తే, తిరిగి వారి పేరును చేర్చడానికి కొత్త ఓటర్ల నమోదు కోసం ఉద్దేశించిన ఫామ్-6 సమర్పించాలని ఎందుకు అడుగుతున్నారని ఈసీని ప్రశ్నించింది.

డ్రగ్ పెడ్లర్లపై ప్రత్యేక నిఘా.. ఎన్‌డీపీఎస్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి

- కరీంనగర్‌ను డ్రగ్ ఫ్రీ కమిషనరేట్‌గా తీర్చిదిద్దేందుకు కృషి: సీపీ గౌష్ ఆలం

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 28

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మాదకద్రవ్యాల నియంత్రణ, ఎన్‌డీపీఎస్ కేసుల దర్యాప్తు పురోగతిపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఈగిల్ టీమ్) ఎస్పీ గిరిధర్, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ అధ్యర్యంలో జరిగిన ఈ సమావేశంలో పెండింగ్ కేసుల వివరాలను పరిశీలించి, దర్యాప్తును వేగవంతం చేయడానికి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గిరిధర్ మాట్లాడుతూ, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల సరఫరాలో కీలకంగా వ్యవహరించే పెడ్లర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. సరఫరా వ్యవస్థను గుర్తించి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ కేసులు ఎందుకు పరిష్కారం కావడం లేదో సమీక్షించి, దర్యాప్తులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు.

పకడ్బందీగా దర్యాప్తు.. నేర నిరూపణకు ప్రాధాన్యం

ఎన్‌డీపీఎస్ చట్టంపై దర్యాప్తు అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, కేసులకు సంబంధించిన ఆధారాలను పద్ధతిగా సేకరించి, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా ఛార్జిషీట్లు దాఖలు చేయాలని గిరిధర్ సూచించారు. న్యాయస్థానాల్లో నేరాలు రుజువయ్యేలా దర్యాప్తు నాణ్యతను పెంచాలని, శిక్షల శాతం మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నిందితులపై కేసు స్వభావం, అందుబాటులో ఉన్న ఆధారాలు, చట్ట నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



విద్యాసంస్థల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు

యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా కళాశాలలు, ఇతర విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక దుష్పరిణామాలను విద్యార్థులకు వివరించాలని తెలిపారు. అలాగే కమిషనరేట్ పరిధిలోని డీ-అడిక్షన్ కేంద్రాల కార్యకలాపాలను పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట చట్టప్రకారం చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సమావేశంలో గంజాయి వినియోగదారులకు కౌన్సెలింగ్ నిర్వహించడం, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడం వంటి అంశాలపై కూడా చర్చించారు. మాదకద్రవ్యాల వినియోగానికి దూరమై సాధారణ జీవనంలోకి తిరిగి రావడానికి అవసరమైన సహకారం అందించడం ప్రాధాన్యమని వివరించారు.

డ్రగ్ రహిత కమిషనరేట్‌గా తీర్చిదిద్దుతాం: సీపీ

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, కమిషనరేట్‌ను మాదకద్రవ్య రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. మత్తు పదార్థాల అక్రమ విక్రయాలు, రవాణాపై నిఘా పెంచి, వాటి నియంత్రణకు సమన్వయంతో చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. యువత భవిష్యత్తును కాపాడేందుకు పోలీసులతో పాటు విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో కమిషనరేట్ ఏసీపీలు వెంకటస్వామి, విజయకుమార్, మాధవి, ఈగిల్ ఏసీపీలు ఉపేందర్, సోమనాథ్, పుష్పన్ కుమార్, సీఐలు, ఎస్ఐలు, దర్యాప్తు అధికారులు పాల్గొన్నారు.

డ్రగ్స్ వాడకంతో జీవితాలు అతలాకుతలం

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- జిల్లా కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితె తో కలిసి ఐ డీఓసీలో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశం

(బుగ్గ కృష్ణమూర్తి శర్మ ప్రజాతీర్పు, సిరిసిల్ల)

అక్టోబర్ - 28



డ్రగ్స్ వాడకంతో కలిగే అనర్థాలు, ఇబ్బందులపై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితె తో కలిసి వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదవుతున్న ఎన్ డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యలు, శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై చేయాల్సిన విస్తృత ప్రచారం, డీ అడిక్షన్ కేంద్రంలో వైద్య సేవలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని సూచించారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే నష్టాలపై పోలీస్, ఎక్సైజ్, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ షాప్ లలో తనిఖీ చేయాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించాలని, డీ అడిక్షన్ సెంటర్ లో జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. అటవీ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో డ్రగ్స్ వాడకంతో కలిగే అనర్థాలు, ఇబ్బందులపై క్రమం తప్పకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. వైద్య ఆరోగ్యశాఖ, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 10 డిగ్రీ కళాశాలలు, 20 జూనియర్ కళాశాలల్లో దాదాపు 2,600 మంది విద్యార్థులకు అవగాహన కల్పించామని తెలిపారు. జిల్లాలోని పాఠశాలల్లో ఆరో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులను సభ్యులుగా ఒక కమిటీ ఏర్పాటు చేసి ప్రతిరోజు ప్రార్థన సమయాల్లో డ్రగ్స్ వాడకంతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎస్పీ మహేష్ బి గితె తెలిపారు. గంజాయి, డ్రగ్స్ వినియోగంతో కలిగే అనర్థాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. సమావేశంలో ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా విద్యాధికారి విజయ్ సాగర్, ఇంటర్ విద్యాధికారి శరత్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, జిల్లా ఎక్సైజ్ అధికారి హిమశ్రీ, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, వ్యవసాయ, కార్మిక, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వానికి ప్రతిరూపం జగిత్యాల పోలీస్

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 28.




జగిత్యాల లొ తిరుమల హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ తిరుపతి గౌడ్ మాతృమూర్తి లక్ష్మి కి బి పాజిటివ్ రక్తం అవసరం అని డాక్టర్ సూచించారు ఈ విషయం తిరుపతి గౌడ్, కానిస్టేబుల్ సుమన్ దృష్టికి తేవడం తో వెంటనే స్పందించి సుమన్ స్పందించి నేలవేల్లి బ్లడ్ బ్యాంకు కి వెళ్లి రక్త ధనం చేసి ప్రాణ దాత గా నిలిచాడు. అత్యవసర పరిస్థితి లో వెంటనే స్పందించి రక్త ధనం చేసిన సుమన్ యావత్ ప్రాణ దాతల తరుపున మరియు బ్లడ్ బ్యాంకు సిబ్బంది మరియు తిరుపతి రెడ్డి బ్లడ్ ఫౌండేషన్ వారి తరుపున హృదయ పూర్వకంగా ధన్యవాదలు తెలియజేశారు ఒక పోలీస్ కానిస్టేబుల్‌గా సమాజాన్ని రక్షించడమే కాకుండా, తన రక్తంతో ప్రాణాలను కాపాడటం నిజంగా అభినందనీయం. “శాంతిభద్రతలను కాపాడటంలోనే కాదు... ప్రాణాలను కాపాడటంలోనూ నేను ముందుంటానని నిరూపించిన నిజమైన హీరో.” సుమన్ “యూనిఫామ్ ధరించి సమాజానికి రక్షణగా నిలిచారు... తన రక్తాన్ని ధారబోసి ఓ తల్లి ప్రాణాలకు ప్రాణదాతగా నిలిచారు. 26 సార్లు రక్తదానం చేసిన మీ సేవా భావానికి కృతజ్ఞతలు. “ఖైదీలను పట్టుకోవడమే కాదు, చావు అంచుల్లో ఉన్నవారిని బ్రతికించడం కూడా పోలీసు విధి అని చాటిచెప్పిన మన కానిస్టేబుల్ సుమన్.

ఆర్థిక ఇబ్బందుల మధ్య బీటెక్ విద్యార్థిని మృతి

- హనుమకొండలో ఘటన.. తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో



హనుమకొండ, అక్టోబర్ 28: కుటుంబ ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో హనుమకొండకు చెందిన 18 ఏళ్ల బీటెక్ విద్యార్థిని శివ హాసిని మృతి చెందింది. టీవీ టవర్ కాలనీకి చెందిన ఆమె హైదరాబాద్‌లోని తీగల కృష్ణారెడ్డి కళాశాలలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. బుధవారం ఆమె నివాసంలో మృతి చెందినట్లు సుబేదారి పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శివ హాసిని తండ్రి గణేష్ మేస్త్రీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇటీవల ఆమె తల్లికి శస్త్రచికిత్స జరగడంతో సుమారు రూ.18 లక్షల వరకు ఖర్చయినట్లు తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు తెలిపాడు. కళాశాల నుంచి పరీక్ష ఫీజు చెల్లించాలంటూ ఫోన్ రావడంతో ఈ నెల 27న గణేష్ హైదరాబాద్‌కు వెళ్లి కుమార్తెను హనుమకొండలోని ఇంటికి తీసుకొచ్చాడు. ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువు కొనసాగించడం కష్టంగా ఉందని, వివాహం చేస్తానని ఆమెతో చెప్పినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. బుధవారం ఉదయం గణేష్ పనికి వెళ్లిన తర్వాత, ఇంట్లో ఉన్న తల్లి మధ్యాహ్నం సుమారు 12.30 గంటల సమయంలో శివ హాసిని తన గదిలో అపస్మారక స్థితిలో ఉండటాన్ని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యులు అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించగా, వారు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించినట్లు పేర్కొన్నారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు సుబేదారి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇన్‌స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్ ఈ వివరాలను వెల్లడించారు.



పత్రిక విలేకరి రామన్న నాయక్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

ప్రజా తీర్పు క్రైమ్ న్యూస్ ప్రతినిధి, అక్టోబర్ 28

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని ఏపూరు గ్రామానికి చెందిన బానోతు రామన్న నాయక్ పై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం ఇట్టి విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఇప్పటివరకు సదరు వ్యక్తులను పట్టుకోవడం గాని వారి ఆచూకీ దొరక పట్టడం గానీ ఎటువంటి కార్యక్రమం చేయలేదు. ఆదివారం రోజంతా ఏపూరు గ్రామంలోని నంబర్ ప్లేట్ లేని కారులో తిరుగుతూ బెల్ట్ షాపులలో మందు తాగుతూ రిక్కీ నిర్వహిస్తు సాయంత్రం ఇతను ఎటు వెళుతున్నాడు గ్రహించి వెంబడించి మామిడి తోట కాడ కాపుగాచి దాడి చేశారు హత్యాయత్నం చేయడానికి ప్రయత్నించారు గిరిజన బిడ్డ ఉద్యమకారుడు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రస్తుతం జనంసాక్షి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేస్తున్నారు ఇతనిపై కావాలని కొంతమంది కక్ష కట్టి వారి ఎదుగుదలను ఓర్వలేక దాడి చేయించారు. ఈ దాడి వెనుక కొంతమంది హస్తముందని అనుమానిస్తున్నాం అర్ధరాత్రి కాపుగాసి నంబర్ లేని కారులో వెంబడించి రామన్న నాయక్ నడుపుతున్న బైక్ ముందు పెట్టి ఆపి కారులో నుంచి ఐదుగురు దుండగులు దిగి బీరు సీసాలతో ఇనుపరాళ్లతో కత్తులతో అతనిపై దాడి చేశారు ఉద్దేశపూర్వకంగా వాళ్ళు దాడి చేశారు ఆదివారము రాత్రి దాడి జరుగుతే ఈరోజు వరకు ఆ వ్యక్తులపై ఎటువంటి చర్యలు చేపట్టలేదు. తక్షణమే దాడికి పాల్పడినటువంటి వారిని పట్టుకుని వారి ఎనుక ఉన్న వారికిని కూడా అరెస్టు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకత్వం డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో భూక్యా జగన్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లాఅధ్యక్షులు ఖీరియా నాయక్ భోజ్యా నాయక్ బాలు నాయ ఎ పాల్గొన్నారు.

నాలుగోసారి రక్తదానం చేసిన వార్డు సభ్యుడు తొగరి హరీష్

(కుమారస్వామి ప్రజాతి రోజు జగిత్యాల రూరల్)అక్టోబర్ 28



జగిత్యాల జిల్లా: మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామానికి చెందిన 11వ వార్డు సభ్యుడు తొగరి హరీష్ అత్యవసర పరిస్థితుల్లో నాలుగోసారి రక్తదానం చేశారు. ఆపదలో ఉన్నవారికి రక్తదానం ద్వారా ప్రాణదానం చేయవచ్చనే ఉద్దేశంతో ముందుకు వచ్చి రక్తదానం చేశారు. అత్యవసర సమయంలో స్పందించి రక్తదానం చేయడం ద్వారా మానవత్వాన్ని చాటుకున్నారు. రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు.

చట్టాలు కఠినంగా అమలు చేస్తాం

- మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు
- మహిళను వేధించిన యువకుడి అరెస్ట్ రిమాండ్ కు తరలింపు
- సిరిసిల్ల డిఎస్పి కత్రోజ్ నాగేంద్ర చారి

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 28 ప్రజా తీర్పు:



మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టాలు కఠినంగా అమలు చేస్తామని సిరిసిల్ల డి.ఎస్.పి కత్రోజ్ నాగేంద్ర చారి అన్నారు. ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన ఓ యువతిని ప్రేమ పేరుతో వెంబడించి, అసభ్యకరంగా ప్రవర్తించిన ఎల్లారెడ్డిపేటలోని కెసిఆర్ ఆత్మగౌరవ కాలనీలో నివాసముంటున్న జుబేర్ కొన్ని రోజులుగా ప్రేమ పేరుతో వెంటాడుతూ, అసభ్యకర మెసేజ్లు పంపడమే కాకుండా సదరు యువతి పై అత్యాచార యత్నానికి ఒడిగట్టాడని డి.ఎస్.పి తెలిపారు. సదరు యువతిని వేధించగా మంగళవారం సాయంత్రం జుబేరును కొంతమంది యువకులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. జుబేర్ మంగళవారం యువతి నివసిస్తున్న గ్రామానికి వెళ్లి అత్యాచారం చేయడానికి ప్రయత్నించగా ఆమె కేకలు వేయడంతో చుట్టుపక్కల ఉన్న వారు రావడంతో పరుగులు తీశాడని డిఎస్పి తెలిపారు. ఇతడి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు అత్యాచారయత్నం కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు డి.ఎస్.పి నాగేంద్ర చారి తెలిపారు. నిందితుడు జుబేర్ పై గతంలో హుజురాబాద్ లో పోక్సో కేస్ కూడా అయి జైలు కి వెళ్ళి వచ్చినాడనీ జుబేర్ నేర ప్రవృత్తిని పరిగణలోకి తీసుకొని అతనిపై రౌడీ షీట్ ఓపెన్ చేయడం జరుగుతుందని సిరిసిల్ల డిఎస్పీ కే.నాగేంద్ర చారి తెలిపారు.ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉద్వేగాలకు లోన్ కాకుండా సమయమనం పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఎవరు చట్టాన్ని దాటి ప్రవర్తించ రాదని హెచ్చరించారు.

నిర్భయంగా పోలీసులకు ఫిర్యాదు చేయండి

ఎవరైనా మహిళలు వేధింపులకు గురైతే నేరుగా ఫిర్యాదు చేయాలని లేదంటే 1112 కు ఫిర్యాదు చేసిన వారికి న్యాయం చేస్తామని డిఎస్పి కోరారు. మహిళలు నిర్భయంగా స్థానిక పోలీస్ స్టేషన్లో కానీ, డీఎస్పీకి కానీ, సిఐకి కానీ ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సిఐ ఓదెల వెంకటేష్ ఎస్సై ఎన్ రమేష్ పాల్గొన్నారు.

నషాముక్తి భారత్ పైన అవగాహన కార్యక్రమం

(వీ వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 28



మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుండి బెల్లంపల్లి చౌరస్తా వరకు నషాముక్తి భారత్ పైన అవగాహన కార్యక్రమంలో కోసం ర్యాలీని చంద్రయ్య ఐఏఎస్ అదనపు జిల్లా కలెక్టర్, ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్,డాక్టర్ సుధాకర్ నాయక్,డాక్టర్ శ్రీధర్,ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిల్ కుమార్,డాక్టర్ సునీల్,జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంక టేశ్వర్,జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి శ్రీ అంజయ్య, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు భాస్కర్ రెడ్డి, మహేందర్రెడ్డి, మధుసూదన్ రెడ్డి,మరియు జిల్లా వైద్య బృందం అల్లాడి శ్రీనివాస్, నాందేవ్,పుట్ట సత్తయ్య, లక్ష్మణస్వామి,సురేందర్, దిశా కార్యకర్తలు వైద్యులు ఆరోగ్య కార్యకర్తలు ప్రైవేట్ జూనియర్ కళాశాల విద్యార్థులు నర్సింగ్ విద్యార్థులు సుమారు 500 మంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా కలెక్టర్, మాట్లాడుతూ నశాము భారత్ పైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారము అవగాహన కార్యక్రమాలను చేపట్టినట్లు అదే విధంగా గవర్నర్, ఆదేశానుసారము ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం మాదకద్రవ్యాల పైన యువతకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది. ఈరోజు నుండి నవంబర్ 14వ తేదీ వరకు జిల్లాలో ఈ కార్యక్రమాలను చేపట్టుతున్నట్లు ముఖ్యంగా మాదకద్రవ్యాలకు బానిస కావద్దు స్వేచ్ఛ జీవితాన్ని ఎన్నుకోండి ఆరోగ్యం పై మాదకద్రవ్యాల హానికారక ప్రభావాలు ఎంతో ఉంటాయి ముఖ్యంగా మానసిక కల్లోలం దూకుడు ప్రవర్తన నిరాశ నిద్రమత్తు గైరాజరు మార్పు ఆర్థికంగా ఆరోగ్యపరంగా మానసికంగా చదువులో అన్ని రంగాల్లో చెడు ప్రభావం చూపుతుంది కావున పిల్లలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని కాలేజీలో లెక్చరర్లు రోజువారీగా పిల్లలకు అవగాహన కలిగించాలని ఆదేశించినారు ముఖ్యంగా ధూమపానం మద్యపానం మత్తు పదార్థాలు గుట్కా పోగాకు ఇతర వ్యసనాలకు దూరంగా ఉండండి మరియు మన చుట్టూ జరుగుచున్న వాటిని క్షుణ్ణంగా పరిశీలించాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరినారు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అందిస్తున్న సేవల పైన సంతృప్తి వ్యక్తం చేసినారు.

డీజిల్ ధరల పెరుగుదలకు అనుగుణంగా వాహనాల బిల్లులు పెంచాలని వినతి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్టోబర్ 28 ప్రజా తీర్పు



పెరుగుతున్న డీజిల్ ధరలను దృష్టిలో ఉంచుకొని వాహనాలకు సంబంధించిన బిల్లులను పెంచాలని కోరుతూ డ్రైవర్లు కం ఓనర్లు అందరూ కలిసి సూపరింటెండింగ్ ఇంజనీర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. డీజిల్ ధరలు పెరగడంతో వాహనాల నిర్వహణ ఖర్చులు అధికమవుతున్నాయని, దీంతో డ్రైవర్లు, వాహన యజమానులపై ఆర్థిక భారం పడుతోందని వారు తెలిపారు. పెరిగిన ఇంధన ధరలకు అనుగుణంగా వాహనాల బిల్లులను సవరించి పెంచాలని కోరారు. తమ సమస్యలను అధికారులు పరిశీలించి, వాహనాల బిల్లులను పెంచేలా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



కోరుట్ల ప్రభుత్వ పాఠశాలలో ఈ-వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన

కోరుట్ల అక్టోబర్ 28 ప్రజాతీర్పు

పట్టణంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఎకో క్లబ్, యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ-వేస్ట్ మేనేజ్‌మెంట్, వ్యర్థాల విభజనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ వ్యర్థాలు, ఈ-వేస్ట్ (ఎలక్ట్రానిక్ వ్యర్థాలు)ను వేర్వేరుగా గుర్తించి, సరైన పద్ధతిలో పారవేసే విధానంపై శిక్షణ ఇచ్చారు. వ్యర్థాలను వాటి రకాలను బట్టి పచ్చ, నీలం, పసుపు, నలుపు రంగుల డబ్బాల్లో వేయాల్సిన విధానాన్ని ప్రత్యక్షంగా వివరించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెత్తను విచ్చలవిడిగా పడేయకుండా, వ్యర్థాలను వేరు చేసి నిర్వహించడం ద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఎకో క్లబ్ కోఆర్డినేటర్ సి.హెచ్. లక్ష్మీనారాయణ, సైన్స్ ఉపాధ్యాయులు సమన్వయం చేశారు.విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై ఆసక్తి చూపుతూ ఇటువంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. గంగాధర్ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జవహర్ నగర్‌లో 'విష' వలయం: ప్రాణాంతక వాయువులతో ప్రజా ఆరోగానికి తీవ్ర ముప్పు!

(వినోద్, ప్రజా తీర్పు,?జవహర్ నగర్, మేడ్చల్ జిల్లా,) అక్టోబర్ 28

జవహర్ నగర్ డంపింగ్ యార్డ్, పవర్ ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో కాలుష్యం కోరలు చాస్తోంది. వ్యర్థాల దహనం వల్ల వెలువడుతున్న అత్యంత ప్రమాదకరమైన 'డైఆక్సిన్లు' (ణఅశీఱఅఅం), 'ఫ్యూరాన్లు' (ఖీబఱీఱఅం) వంటి విషవాయువులు గాలిలో కలిసి స్థానికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి. రాత్రి వేళల్లో వస్తున్న తీవ్ర దుర్వాసనతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతూ నరకయాతన అనుభవిస్తున్నారు.

విషవాయువుల దాడి -- ఆరోగ్య సమస్యల భయం:

?శ్వాసకోశ వ్యాధులు: గాలి ద్వారా శరీరంలోకి చేరుతున్న ఈ ప్రమాదకర రసాయనాల వల్ల చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు ఊపిరితిత్తుల వ్యాధులు, తీవ్రమైన ఆస్తమా, శ్వాసకోశ ఇబ్బందుల బారిన పడుతున్నారు. చర్మ అలర్జీలు: కాలుష్య ప్రభావంతో చర్మం కందిపోవడం, ఎర్రటి దద్దుర్లు, తీవ్రమైన దురదలు వ్యాపిస్తున్నాయి. బాధితులు ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. ?ఇతర సమస్యలు: నిరంతరం కళ్ల మంటలు, తగ్గని తీవ్ర తలనొప్పితో ప్రజలు సతమతమవుతున్నారు.

అధికారులు తక్షణమే స్పందించాలి:

ఒకవైపు కొండలా పేరుకుపోతున్న చెత్త, మరోవైపు నిరంతరం వెలువడే విషవాయువులతో జవహర్ నగర్ ప్రాంతం ఒక ప్రాణాంతక విపత్తు వైపు పయనిస్తోంది. సంబంధిత అధికారులు, పర్యావరణ శాఖ తక్షణమే స్పందించి కాలుష్య నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు.



పలుకుటుంబ బాధితులను పరామర్శించిన కుచాడి శ్రీహర్ రావు

నిర్మల్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 28 (ప్రజాతీర్పు):

నిర్మల్ పట్టణం లోని బెస్తవార్పేట్ కు చెందిన విశ్రాంత సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ చలివేంద్రి శ్రీహరి రావు మంగళవారం పరమపదించగా వారి కుటుంబ సభ్యులను బుధవారం వారి స్వగృహం లో పరామర్శించడం జరిగింది.అట్లే పట్టణం లోని మంజులపూర్ కు చెందిన గొండ (మంగళారపు రాజన్న) సోమవారం పరమాపదించారు. వారికుటుంబ సభ్యులను మంజులపూర్ లోని వారి స్వగృహంలో కలసి పరామర్శించటం జరిగింది. అనంతరం బోయి వాడ బస్సుడిపో ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త రవీందర్ తండ్రి సోమవారం పరమపదించారు. వారికుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈ పరామర్శ కార్యక్రమం లో కుచాడి శ్రీహరి రావు తో పాటు మార్కెట్ కమిటి చైర్మెన్ సోమ భీమ్ రెడ్డి గండిరామన్న ఆలయ కమిటి చైర్మన్ కొట్టె శేఖర్, మంజులపూర్ మాజీ ఎంపీటీసీ నర్సారెడ్డి, పద్మనాభ్ గౌడ్ పాల్గొన్నారు.



వైద్యుడు మాటేటి సదానందం కు నివాళులు అర్పించిన బీసీ సంఘం నాయకులు

- చిత్రపటానికి పూలు వేసిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, బాల్నె సర్వేశం

నర్సంపేట అక్టోబర్ 28 ప్రజా తీర్పు ప్రతినిధి

వరంగల్ జిల్లా నర్సంపేట మండలం గురజాల గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాటేటి వేణు, మాటేటి వెంకటేశ్వర్లు, మాటేటి శ్రీధర్ ల తండ్రి బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట పట్టణ కార్యదర్శి భేతి భాస్కర్ మామ ప్రముఖ వైద్యులు మాటేటి సదానందం 5వ రోజు కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, నర్సంపేట నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు బాల్నె సర్వేశం లతో పాటు బీసీ సంఘం నాయకులు పాల్గొని సదానందం చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ మాటేటి సదానందం గురజాల గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు గత కొన్నేళ్లుగా నిస్వార్థంతో వెద్య సేవలు అందించి అక్కడి ప్రజల గుండెల్లో నిలిచిన వ్యక్తి సదానందం అని ఆయన మృతి చెందడం ఆయా గ్రామాల ప్రజలకు తీరని లోటని డ్యాగల శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ నాయకులు గుండు బాబ్జీ, కర్రి శివాజీ, జమీల్, రాజు తదితరులు పాల్గొన్నారు.



పట్టభద్రుల ఓటరు నమోదు కేంద్రం ప్రారంభించిన - బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట అక్టోబర్ 28 ప్రజా తీర్పు ప్రతినిధి

నర్సంపేట పట్టణ ఎమ్మెల్సీ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్ ఆధ్వర్యంలోని ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విభారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... పట్టభద్రులారా ఆలోచించండి! అవకాశవాదులకు కాదు, పట్టభద్రుల సమస్యల కోసం పోరాడే వారికి, పట్టభద్రులకు న్యాయం చేసే వారికి మీ అమూల్యమైన ఓటు వేసి సపోర్ట్ చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఓటు నమోదు చేసుకోని పట్టభద్రులందరూ వెంటనే భారతీయ జనతా పార్టీ ఓటు నమోదు కేంద్రంలో మీ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. ఇండియన్ ఆయిల్ (వజపల్లి లక్ష్మయ్య) బంక్, వరంగల్ రోడ్, నర్సంపేట ఓటు నమోదు చేసుకోవడంలో ఎవరికైనా ఏదైనా ఇబ్బంది ఉన్నా, ఈ నమోదు కేంద్రం అందరికీ ఉపయోగపడుతుందని, బీజేపీ కార్యకర్తలు అందరికీ అండగా నిలబడి నమోదు చేయిస్తారని తెలియజేశారు. పట్టభద్రులందరూ తప్పకుండా మీ ఓటు నమోదు చేసుకోండి! మీ ఓటే మీ భవిష్యత్తు! ఓటు నమోదులో ఏదైనా సందేహం / ఇబ్బంది ఉంటే, వెంటనే క్రింది వారిని సంప్రదించండి రేసు శ్రీనివాస్ - 98495 63400 వడ్డేపల్లి నరసింహ రాములు - 94400 05092. కట్ల రాంచంద్రారెడ్డి - 99485 50590.

చింతల నవీన్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

మంథని, అక్టోబర్-28 (ప్రజాతీర్పు)



మంథని మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన యువకుడు చింతల నవీన్ ఇటీవల మంథని పెట్రోల్ బంక్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బుధవారం నవీన్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా నవీన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ప్రమాద వివరాలను తెలుసుకుని, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. యువకుడు అకాల మరణం చెందడం పట్ల విచారం వ్యక్తం చేస్తూ, బాధిత కుటుంబానికి తన సానుభూతిని తెలియజేశారు.

ఎల్లారెడ్డిపేటను కరువు మండలంగా ప్రకటించాలి



బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా,రాస్తా రోకో

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 28 ప్రజా తీర్పు

ఎల్లారెడ్డిపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎల్లారెడ్డిపేట మండల శాఖ అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కరువు మండలాల జాబితాలో ఎల్లారెడ్డిపేట మండలానికి చోటు కల్పించకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. మండలంలో సాధారణం కంటే 35 శాతం కంటే తక్కువ వర్షపాతం నమోదైందని, వర్షాకాలంలోనే అనేక మంది రైతుల వరి పొలాలు ఎండిపోయాయని వారు పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితులతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అధికారులు,రాష్ట్ర ప్రభుత్వం ఎల్లారెడ్డిపేట మండలంపై ప్రత్యేక దృష్టి సారించాలని బీజేపీ నాయకులు కోరారు.రానున్న రోజుల్లో సాగునీరు, తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. రైతుల కష్టాలను గుర్తించి ఎల్లారెడ్డిపేట మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించి, అర్హులైన రైతులకు ప్రభుత్వ పరంగా తగిన సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి దాసరి గణేష్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఉడుగుల యాదగిరి, ఉపాధ్యక్షులు బాలా గౌడ్, బంధారపు లక్ష్మారెడ్డి,రావుల గాల్ రెడ్డి,గంట బాలకృష్ణ,శ్రీనివాస్ రెడ్డి, రంజిత్, వంగల రాజిరెడ్డి, సాగర్ గౌడ్,సాజిత్, రాకేష్,అంతర్పుల తిరుపతి, పరశురాం రెడ్డి, దేవయ్య, హనుమంతు, రాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మహిళల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట:

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 28.

రాయికల్ మండలం తాట్లవాయి గ్రామంలో బుధవారం రూ.10 లక్షలతో నిర్మించిన వెలుగుబాట మహిళా సంఘ భవనాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు, స్వయం సమృద్ధి సాధించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు: రేవంత్ రెడ్డి నాయకత్వంలో సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, ఏకకాలంలో రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాలు అమలవుతున్నాయి అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి: జగిత్యాలలో పెద్ద సంఖ్యలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం జరిగిందని, తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజల రుణాన్ని నియోజకవర్గ అభివృద్ధితో తీర్చుకుంటానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలతో అనుబంధం: రాజకీయాల్లోకి రాకముందే ఉచిత వైద్య శిబిరాల ద్వారా రాయికల్ మండల ప్రజలతో ఏర్పడిన అనుబంధాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటానని పేర్కొన్నారు. రైతులకు, ప్రజలకు సూచన: ముందస్తు వాతావరణ మార్పుల (ఎల్ నినో) దృష్ట్యా రైతులు నీటిని పొదుపుగా వాడుతూ ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యుత్‌ను కూడా పొదుపుగా ఉపయోగించాలని పిలుపునిచ్చారు. డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు గ్రామ నాయకులు.

రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థి శ్రీహాస్

- జోనల్ స్థాయి పోటీల్లో ప్రతిభ.. విద్యార్థిని అభినందించిన డాక్టర్ నరేందర్ రెడ్డి

(జక్కుల శ్రీకాంత్, ప్రజాతీర్పు ప్రతినిధి) అక్టోబర్ 28

కరీంనగర్: పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో నిర్వహించిన జోనల్ స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన కరీంనగర్ కొత్తపల్లి అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి పి. శ్రీహాస్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అండర్-15 విభాగంలో ప్రతిభ చాటిన శ్రీహాస్ నవంబర్ 10, 11, 12 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన సభకు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శ్రీహాస్‌ను పుష్పగుచ్ఛంతో అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఆయన సూచించారు. రోలర్ స్కేటింగ్ వంటి క్రీడలు శారీరక సమతుల్యత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులను వివిధ క్రీడా పోటీలకు సిద్ధం చేసేందుకు అవసరమైన వసతులు, వనరులను సమకూరుస్తున్నామని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ శ్రీహాస్ విజయం సాధించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నషా ముక్త్ భారత్‌పై విద్యార్థుల ప్రతిజ్ఞ

మాదక ద్రవ్యాల నిర్మూలనకు విద్యార్థుల ర్యాలీ

(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజా తీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) అక్టోబరు 28

నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో విద్యాభారతి పాఠశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకుంటామని, చక్కటి సమాజ నిర్మాణంలో భాగస్వాములమవుతామని ప్రతిజ్ఞ చేశారు.అనంతరం విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని మండల విద్యాధికారి శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్, రెడ్‌క్రాస్ సభ్యుడు శరత్‌కుమార్, ప్రిన్సిపాల్ అభిలాష, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పీఎం శ్రీ పాఠశాలలో హెడ్బాయ్, హెడ్‌గర్ల్ ఎన్నికలు

హెడ్‌గర్ల్‌గా హెచ్. స్వాతి, హెడ్బాయ్‌గా ఎం. మణిచరణ్ ఎన్నిక

కోరుట్ల అక్టోబర్ 28 ప్రజాతీర్పు



జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో హెడ్బాయ్, హెడ్‌గర్ల్ ఎన్నికలను విద్యార్థులు స్వయంగా నిర్వహించారు. ఎన్నికల ఓట్ల లెక్కింపు అనంతరం హెడ్‌గర్ల్‌గా హెచ్. స్వాతి 346 ఓట్లతో, హెడ్బాయ్‌గా ఎం. మణిచరణ్ 204 ఓట్లతో ఎన్నికైనట్లు ప్రకటించారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికల ప్రక్రియ కొనసాగింది. విద్యార్థులే ఎన్నికల నిర్వహణలో పాల్గొని, ఓటు వేసే విధానం, ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల విధానంపై అవగాహన కల్పించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్లకొండ గంగాధర్ తెలిపారు. సోషల్ స్టడీస్ ఉపాధ్యాయిని రాధికతో పాటు పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల సహకారంతో ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు.

భైంసా సమగ్రాభివృద్ధికి మాస్టర్ ప్లాన్

- 2040 అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28 (ప్రజాతీర్పు):



భైంసా పట్టణ సమగ్రాభివృద్ధికి మాస్టర్ ప్లాన్ కీలకంగా దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. పట్టణంలో పెరుగుతున్న జనాభా, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. బుధవారం భైంసా పురపాలక కార్యాలయంలో మాస్టర్ ప్లాన్ అమలుపై రెండో కన్సల్టేటివ్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మాస్టర్ ప్లాన్‌పై సంబంధిత స్టేక్‌హోల్డర్లతో ఇప్పటికే కలెక్టరేట్‌లో తొలి కన్సల్టేటివ్ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుత ముసాయిదా మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు, ప్రజాప్రతినిధులకు, సంబంధిత వర్గాలకు ఏవైనా సందేహాలు, అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. తాజా గణాంకాల ప్రకారం భైంసా పట్టణ జనాభా సుమారు 60 వేల వరకు ఉందని, భవిష్యత్‌లో జనాభా మరింత పెరిగే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా పట్టణ ప్రణాళిక ఉండాల్సిన అవసరం ఉందన్నారు. 2040 నాటికి పట్టణ అవసరాలను దృష్టిలో ఉంచుకొని రహదారులు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, మైదానాలు, పార్కులు తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్‌లో ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అందరి సహకారం, సూచనలతో భైంసా మాస్టర్ ప్లాన్‌ను అమలు చేసి పట్టణ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేద్దామని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మాస్టర్ ప్లాన్ అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా రూపొందించాలని సూచించారు. ముసాయిదా మాస్టర్ ప్లాన్‌పై ఎవరికైనా సందేహాలు, అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పారిశ్రామిక, వాణిజ్య, నివాస ప్రాంతాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పట్టణ మౌలిక వసతుల మెరుగుదలకు మాస్టర్ ప్లాన్ ఎంతో కీలకమని పేర్కొన్నారు. కన్సల్టేటివ్ వర్క్‌షాప్‌లో డైరెక్టరేట్ ఆఫ్ టౌన్ ప్లానింగ్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఏడీ అశ్విని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముసాయిదా మాస్టర్ ప్లాన్‌ను వివరించారు. పారిశ్రామిక, వాణిజ్య, నివాస జోన్లకు సంబంధించిన పటాలను, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలను సమగ్రంగా వివరించారు. ముసాయిదా మాస్టర్ ప్లాన్‌పై పలువురు వ్యక్తం చేసిన సందేహాలను ఆమె నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి, వైస్ చైర్మన్ కుతిజా సిద్దికీ, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏఎస్పీ సాయి కిరణ్, మున్సిపల్ కమిషనర్ సంతోష్ కుమార్, కౌన్సిల్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

నర్సంపేట రూరల్, ఖానాపూర్, అక్టోబర్ 28, ప్రజా తీర్పు ప్రతినిధి:

తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్, బుధరావుపేటలో ఈరోజు షీ టీం ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సేవలు, ఫోక్ షో కేసుల గురించి పోలీసు సిబ్బంది వివరించారు. విద్యార్థినులు ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా వెంటనే షీ టీంను సంప్రదించాలని సూచించారు. టీనేజ్ దశ విద్యార్థుల జీవితంలో ఎంతో కీలకమైనదని, ఈ సమయంలో చదువుపై ఏకాగ్రత సాధించి, కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థినులు తమ భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని, అవసరమైనప్పుడు పోలీసుల సహాయం తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుళ్లు మౌలాలీ, తిరుపతి, భవ్యతో పాటు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ మల్లికార్జున రావు, ఉపాధ్యాయులు శ్రీధర్, రాజేందర్, రాజేంద్రప్రసాద్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



యూత్ అండ్ ఎకో క్లబ్ ఆధ్వర్యంలో ఈ-వేస్ట్ సేకరణ కార్యక్రమం

అదేవిధంగా, పాఠశాలలో యూత్ అండ్ ఎకో క్లబ్ ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల (ఈ-వేస్ట్) సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ ఇళ్లలో నిరుపయోగంగా ఉన్న చార్జర్లు, రిమోట్లు, చార్జింగ్ లైట్లు, స్పీకర్లు, కీబోర్డులు తదితర ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పాఠశాలకు తీసుకువచ్చి అందజేశారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సాధారణ చెత్తలో కలపకుండా, పర్యావరణానికి హాని కలగని విధంగా శాస్త్రీయ పద్ధతుల్లో డిస్పోజల్ చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడవచ్చని ఈ సందర్భంగా వివరించారు. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ అండ్ ఎకో క్లబ్ ఇన్‌చార్జ్ రాజేందర్ ,రాధికతోపాటు ఉపాధ్యాయులు మల్లికార్జున రావు, రాజేంద్రప్రసాద్, విఘ్నేశ్వర రావు, శ్రీనివాస్, రాజ్‌కుమార్, వేణు, వసీం చారి ,నిర్మల, తదితరులు పాల్గొన్నారు.



ఉష్ణమండల వ్యాధుల నివారణకు ఉమ్మడి కృషి అవశ్యం: డాక్టర్ అహ్మద్

పటాన్ చేరు, అక్టోబరు 28 ప్రజాతీర్పు ప్రతినిధి

నిర్లక్ష్యం చేయబడిన ఉష్ణమండల వ్యాధులను ఎదుర్కోవాలంటే శాస్త్రవేత్తలు, విధాన రూపకర్తలు, సామాజిక పరిశోధకులు కలిసి పనిచేయాలని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, జీవశాస్త్రాల విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఫర్హాన్ అహ్మద్ స్పష్టీకరించారు. హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) యొక్క సంస్థాగత పరిశోధన కమిటీ, తన పరిశోధన సదస్సుల శ్రేణిలో భాగంగా ఎనిమిదవ సెమినార్ ను బుధవారం నిర్వహించింది. 'వేడెక్కుతున్న ప్రపంచం కోసం వ్యాక్సిన్ ల రూపకల్పన: డెంగ్యూపై పోరాటంలో విజ్ఞానం, సమానత్వం, విధానం' అనే శీర్షికన దీనిని ఏర్పాటు చేశారు. డాక్టర్ అహ్మద్, డెంగ్యూ వ్యాప్తిపై వాతావరణ మార్పులు, పర్యావరణ కారకాల ప్రభావాన్ని వివరిస్తూ, ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న డెంగ్యూ ముప్పు గురించి చర్చించారు. వ్యాక్సిన్ ఆవిష్కర్తలుగా తమ ప్రయోగశాల ఈ సమస్యను ఎలా పరిష్కరించిందో ఆయన వివరించారు. ఈ పరిశోధన ఫలితాలు ప్రాథమిక, ప్రీ-క్లినికల్ దశలో ఉన్నప్పటికీ, ఈ రంగాన్ని వెనక్కి నెట్టిన భద్రత, సమర్థతకు సంబంధించిన రాజీలను, మరింత తెలివైన వ్యాక్సిన్ రూపకల్పన ద్వారా పరిష్కరించవచ్చని ఇవి చూపిస్తున్నాయన్నారు. పలువురు అధ్యాపకులు ఈ చర్చలో చురుకుగా పాల్గొని, పలు సందేహాలపై వివరణలు కోరడంతో పాటు డాక్టర్ అహ్మద్ పరిశోధనా నైపుణ్యాన్ని, స్పష్టమైన వివరణను ప్రశంసించారు.

ప్రశస్తు 2.0 స్క్రీనింగ్‌ను విజయవంతం చేయాలి

- నవంబర్ 15వ తేదీలోగా మొదటి దశ పూర్తి చేయాలి – మండల విద్యాశాఖ అధికారి బానోతు వెంకట్రాం

నర్సంపేట రూరల్, ఖానాపూర్, అక్టోబర్ 28, ప్రజా తీర్పు ప్రతినిధి:



సమ్మిళిత విద్యలో భాగంగా నిర్వహిస్తున్న ప్రశస్తు 2.0 స్క్రీనింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఖానాపూర్ మండల విద్యాశాఖ అధికారి బానోతు వెంకట్రాం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం ఖానాపూర్ మండల వనరుల కేంద్రంలో నిర్వహించిన సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. మండలం లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న 3 నుంచి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ప్రశస్తు 2.0 ద్వారా స్క్రీనింగ్ నిర్వహించి, వారిలో ప్రత్యేక అవసరాలకు సంబంధించిన సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించాలని సూచించారు. తద్వారా ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులను గుర్తించి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంపై రిసోర్స్ పర్సన్లు తాళ్లపల్లి రాజు, మహేందర్, రజిని మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా పరిశీలించి, ప్రశస్తు 2.0 స్క్రీనింగ్ మొదటి దశను బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని కోరారు. ఉపాధ్యాయులు యాప్‌లో సూచించిన విధానాన్ని అనుసరిస్తూ విద్యార్థుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. నవంబర్ 15వ తేదీలోగా స్క్రీనింగ్ మొదటి దశను పూర్తి చేయాలని మండల విద్యాశాఖ అధికారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్లు, ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

డా. కూన వేణు గోపాల కృష్ణకు జిన్నారం తహసీల్దార్‌కు ఘన సన్మానం

పటాన్ చేరు, అక్టోబరు 28 ప్రజాతీర్పు ప్రతినిధి



సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలానికి విచ్చేసిన రాష్ట్ర యువజన సంఘాల సమితి అధ్యక్షుడు డా. కూన వేణుగోపాలకృష్ణను యువజన సంఘాల సమితి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అదేవిధంగా జిన్నారం మండల తహసీల్దార్‌ను సైతం యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా యువజన సంఘాల సమితి జిల్లా ఉపాధ్యక్షుడు ఆది రామకృష్ణ, జిన్నారం గ్రామానికి చెందిన యువజన నాయకుడు పుట్టి భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో యువజన సంఘాల సమితి కమిటీలను ఏర్పాటు చేస్తూ యువతను సామాజిక సేవా కార్యక్రమాల వైపు నడిపించడం అభినందనీయమన్నారు. యువజన సంఘాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి యువతను సంఘటితం చేయడంలో రాష్ట్ర అధ్యక్షుడు డా. కూన వేణుగోపాలకృష్ణ చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు యువత సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతూ పేదలకు సహాయం, విద్యార్థులకు చేయూత, ప్రజా సమస్యల పరిష్కారం వంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లాలో యువజన సంఘాల సమితిని మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్రస్థాయి నాయకత్వం సహకరించాలని కోరారు. జిల్లాలోని యువతకు సమితిలో బాధ్యతలు అప్పగించి, సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడానికి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు ఆది రామకృష్ణ, పుట్టి భాస్కర్, పోచమ్మల స్వామి, సాయి రెడ్డి , భూమయ్య ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

న్యూసెన్స్ చేస్తే.. స్వచ్ఛభారత్ శిక్ష!.

- ముగ్గురు వ్యక్తులకు గంటపాటు పారిశుద్ధ్య పనులు చేయాలని కోర్టు ఆదేశం.
- మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో న్యూసెన్స్‌కు పాల్పడిన ముగ్గురిపై కేసులు.

మేడిపల్లి, అక్టోబర్ 28 (ప్రజాతీర్పు):



మేడిపల్లి:బహిరంగ ప్రదేశాల్లో న్యూసెన్స్‌కు పాల్పడుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని మేడిపల్లి పోలీసులు స్పష్టం చేశారు. మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో న్యూసెన్స్‌కు పాల్పడిన ముగ్గురు వ్యక్తులకు గంటపాటు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని న్యాయస్థానం ఆదేశించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అక్టోబర్ 21న బి. నరేష్ (27), అక్టోబర్ 24న జి. కరుణాకర్ (34), ఎం. శ్రీనివాస్ (36) మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో న్యూసెన్స్‌కు పాల్పడినట్లు గుర్తించి వారిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. అనంతరం ముగ్గురిని న్యాయస్థానం ముందు హాజరుపరచగా, కేసును విచారించిన న్యాయమూర్తి గంటపాటు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొని పారిశుద్ధ్య పనులు చేయాలని ఆదేశించినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రజలకు అసౌకర్యం కలిగించే విధంగా ప్రవర్తించినా, బహిరంగ ప్రదేశాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో వ్యవహరించి పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని సూచించారు.



కే.శే. కొండా కొమురమ్మ... కాలేశ్వర, ముక్తేశ్వరస్వామి గోదావరి త్రివేణి సంగమంలో అస్థికల పిండ ప్రధానం

నర్సంపేట అక్టోబర్/28 ప్రజా తీర్పు ప్రతినిధి

వరంగల్ జిల్లా గీసుకొండ మండలం వంచనగిరి గ్రామ పెద్దలు కొండా మల్లేశం, ప్రవీణ్, రాజు తల్లియైన (కీర్తిశేషురాలు) కొండా కొమురమ్మ అస్థికల పిండ ప్రధానం మరియు 10 నెలల పుణ్యవచన పూజా కార్యక్రమం బుధవారం రోజున కాలేశ్వర ముక్తేశ్వరస్వామి పుణ్యక్షేత్ర బ్రాహ్మణ దేవాలయం త్రివేణి సంగమం గోదావరి నది యందు పుణ్యక్షేత్ర బ్రాహ్మణ సంగం సీనియర్ పండితులు పెద్దలు సదాశివుడు శాస్త్రి మరియు రాజు శాస్త్రి సనాతన హిందూ శాస్త్ర ప్రకారం పుణ్యవచన పూజలు నిర్వహించి, కుటుంబ సభ్యులను తోటి బంధువులను ఆత్మీయంగా నిండు మనసుతో దీవించినారు. ఈ కార్యక్రమానికి కూతురు అల్లుడు కూస సరిత, సుదర్శన్, పాత్రికేయులు.. బంధుమిత్రులతో కలిసి హాజరై, కీ.శే. కొండా కొమురమ్మ,చేసిన సేవలను మరువలేని జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి బంధువులు కొండా సంపత్, వనం శంకర్, భారత్ పెట్రోలియం ఎలిషాల ఫిల్లింగ్ స్టేషన్ డీలర్: కూస నితిన్ పటేల్, కానిస్టేబుల్ గడ్డం రాజ్ కుమార్,రావిశెట్టి శేఖర్, కొండా బ్రదర్స్ రవి, శ్రీను, కిరణ్, రాజు, శ్రీధర్, సాయికుమార్,మణి, అమిరిశెట్టి బ్రదర్స్ కృష్ణ,నవీన్, కృష్ణ, చాపల సంపత్, వెంపటి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



మంచిర్యాల జిల్లాను 'సురక్షిత్ ప్లస్' దిశగా తీసుకువెళ్లేందుకు సమన్వయంతో కృషి చేయాలి

- జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, అదనపు కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాకేష్ గుప్తా

(వీ వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 28

మొబిలైజేషన్ ఎయిడ్స్ సురక్ష కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా 'సురక్షిత్' హోదాను సాధించడం అభినందనీయమని జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, అదనపు కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాకేష్ గుప్తా తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సన్మాన్ సమా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, అదనపు కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ మాట్లాడుతూ సురక్షిత్ హోదాను సాధించడంలో జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం కృషి అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో 'సురక్షిత్ ప్లస్' హోదాను సాధించే దిశగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణలో భాగంగా ప్రజలలో అవగాహన కల్పించడం, క్షేత్రస్థాయిలో మొబిలైజేషన్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం జరిగిందని తెలిపారు. వివిధ శాఖలు, ఆరోగ్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల సమిష్టి కృషితో జిల్లాకు గుర్తింపు లభించిందని తెలిపారు. సాధించిన ప్రగతిని కొనసాగిస్తూ, హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణ చర్యలను మరింత విస్తృతం చేయాలని, ప్రజలకు అవసరమైన అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని అధికారులకు సూచించారు. అన్ని విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, నిర్దేశిత లక్ష్యాలను సాధించడం ద్వారా జిల్లాను 'సురక్షిత్ ప్లస్' హోదా దిశగా తీసుకువెళ్లాలని తెలిపారు. అనంతరం జిల్లాలో 'సురక్షిత్' హోదా సాధించేందుకు విశేష కృషి చేసిన పలువురు సిబ్బందిని ఈ సందర్భంగా ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిఎంఓ వెంకటేశ్వర్లు, దిశ సి పి ఎం ఎ.నీలిమ, దిశ సిఎస్ఓ రాజేష్, డిఎండిఓ సంతోష్, ఎల్‌డబ్ల్యూఎస్ సూపర్‌వైజర్ శ్రీకాంత్, ఆరోగ్య శాఖ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కిష్టంపేటలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజాతీర్పు

తాండూర్ మండలం రిపోర్టర్) అక్టోబర్ 28



తాండూర్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని తాండూర్ మండలం కిష్టంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు.నూతన స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ పంపిణీ ప్రక్రియ మరింత పారదర్శకంగా, సులభతరంగా మారుతుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కామిని శ్రీనివాస్, సర్పంచ్ సార్ల తిరుపతి, ఉపసర్పంచ్ అనుమండ్ల విక్రమ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.

భూ భారతి రీ-సర్వే కి రైతులు సహకరించాలి

జిల్లా కలెక్టర్ కె హైమావతి

సిద్ధిపేట జిల్లా: అక్టోబర్ 28 ప్రజా తీర్పు

బుధవారం కొమురవెల్లి మండలం తపాస్ పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతి భూముల రీసర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...దేశానికి స్వాతంత్రపు పూర్వం చేసిన భూముల సర్వే మళ్ళీ ఇప్పుడు భూముల సర్వే చేయడం జరుగుతుందని, పెరిగిన జనాభా ఆధారంగా భూ సమస్యలు ఎక్కువ మొత్తంలో పెరిగాయని దీనికి శాశ్వత పరిష్కారం అందించడం కోసం ప్రభుత్వం భూ-భారతి రీ-సర్వే చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ విస్తీర్ణం ఎంత, ఇప్పటి వరకు ఎంత సర్వే జరిగిందనే విషయాలను అధికారులతో ఆరా తీశారు. రీ-సర్వే లో వేగం పెంచాలని ఉదయం మొదలు పెట్టి రోజు 40 ఎకరాల పైన సర్వే చేసేలా పని చెయ్యాలని అధికారులను ఆదేశించారు. భూ రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితత్వంతో, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రీ-సర్వే సమయంలో భూమి విస్తీర్ణం, సర్వే నంబర్లు, హద్దులు, పట్టా వివరాలు తదితర అంశాలను సంబంధిత రికార్డులతో సరిపోల్చి నమోదు చేయాలని తెలిపారు. సర్వే లో ప్రతిదీ రెవెన్యూ రికార్డు లో పొందుపరచాలని, సర్వే చేసిన భూ వివరాలను సంబంధిత భూమి యజమానులకు తెలియజేయాలని తహసీల్దార్ ను ఆదేశించారు. భూ భారతి రీ-సర్వే కి రైతులు సహకరించాలని, దీని ద్వారా హద్దులు, సర్వే నెంబర్ బై నంబర్ ల సమస్య తలెత్తకుండా పగడ్బందిగా నిర్దేశించుకోవడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ వెంట తహసిల్దార్, స్థానిక సర్పంచ్ , ప్రజా ప్రతినిధులు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలు వలసలు వెళ్ళిపోకుండా గ్రామంలో కొత్త కొత్త పనులను గుర్తించి వాటి ద్వారా పనులు కల్పించాలి ...

రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క..

సిద్దిపేటజిల్లా (అక్టోబర్ 28:ప్రజా తీర్పు)



బుధవారం రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, సెర్ప్ సిఈఒ డి. దివ్య దేవరాజన్ తో కలిసి అదనపు కలెక్టర్లు, పిడి డిఆర్డిఎ, సర్పంచులు, ఎంపిడిఓ లతో వీబి జి రాంజీ, ఎల్ నీనో ప్రభావాన్ని తగ్గించడానికి తీసుకోవలసిన చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రస్తుతం ఎల్ నీనో ప్రభావం వల్ల వర్షాలు సరిగ్గా లేక పంటలు ఎండిపోతున్నాయని ఇతరులను గ్రామీణ కూలీలకు రైతులకు వీబి జి రాంజీ కింద ఉపాధి హామీ పనులు కల్పించాలని సూచించారు. ప్రజలు వలసలు వెళ్ళిపోకుండా గ్రామంలో కొత్త కొత్త పనులను గుర్తించి వాటి ద్వారా పనులు కల్పించాలని తెలియజేశారు. ఉపాధి హామీ పని చేయడం వల్ల కూలి దొరకడంతో పాటుగా గ్రామానికి మెటీరియల్ కాంపోనెంట్ కింద సిసి రోడ్లు మ్యారేజ్ హాల్లో ఇతర అభివృద్ధి పనులు చేసుకునేందుకు అవకాశం కలుగుతుందన్నారు. వీబి జి రాంజీ పథకం కింద 375 రకాల పనులు ఉన్నాయని వాటిని సర్పంచులకు వివరించి పనిదినాలు పెంచేవిధంగా చూడాలని చెప్పారు. వీబి జి రాంజీ పథకం ద్వారా చేసిన పనులకు పది రోజుల్లోనే డబ్బులు ఖాతాలో జమ అవుతాయని అందువల్ల సర్పంచులు డబ్బులు రావు అనే భయం అవసరం లేదని, ఇచ్చిన ప్రతి పనిని కాల పరిమితితో పూర్తి చేయాలని సూచించారు. పాఠశాల భవనాలు గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, వివో భవనాలు గోదాములు కమ్యూనిటీ హాలు వంటి అభివృద్ధి పనులను చేపట్టి త్వరగా పూర్తి చేస్తే సకాలంలో డబ్బులు జమ అవుతాయని తెలియజేసారు. గ్రామ సభలు ఏర్పాటు చేసి పనులను గుర్తించడం, వాటిని ఆన్లైన్ చేయడం, నిలబడి సకాలంలో పనులు పూర్తి చేయించాలని సర్పంచులను సూచించారు. గ్రామాలను అభివృద్ధి చేసుకొని ఆదర్శ గ్రామంగా నిలబెట్టుకునేందుకు వీబిజి రాంజీ ఒక సువర్ణ అవకాశమని దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఆదర్శ గ్రామంగా ఎంపికైన గ్రామానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా కోటి రూపాయలు అందజేస్తుందని తెలిపారు. అదేవిధంగా పశువులకు తాగునీటికి నీటి కుంటలు, చెక్ డ్యాం లు వీబి జి రాంజీ పథకం కింద నిర్మించాలని సూచించారు. రైతులు లేదా గ్రామ సంఘం ద్వారా పశువులకు గడ్డి సాగు చేస్తే ఎకరానికి 14 వేల రూపాయలు ప్రభుత్వం ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. రైతులు 14 వేల రూపాయల సహాయంతో పాటుగా సాగుచేసిన గడ్డిని అమ్ముకొని మరింత లబ్ధి పొందవచ్చని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లోసమీకృత జిల్లా కార్యాలయ సముదాయం నుండి జిల్లా కలెక్టర్ కె హైమావతి, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జడ్పీ సీఈఓ రమేష్, పశుసంవర్ధక శాఖ, ఇరిగేషన్, తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఈ-వేస్ట్ నిర్వహణపై జెడ్పీహెచ్ఎస్ ఆరెంద విద్యార్థులకు అవగాహన

మంథని, అక్టోబర్-28 (ప్రజాతీర్పు)

పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే లక్ష్యంతో మంథని మండలంలోని ఆరెంద జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఈ-వేస్ట్ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు తమ ఇళ్లలోని పాడైన, పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులను పాఠశాలకు తీసుకొచ్చి ఉపాధ్యాయుల సమక్షంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈ. నరసింహారావు మాట్లాడుతూ.. పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ-వేస్ట్ బాక్సులో వాటిని వేయాలని, తమ తల్లిదండ్రులకు, చుట్టుపక్కల ప్రజలకు కూడా ఈ విషయంపై అవగాహన కల్పించాలని విద్యార్థులను కోరారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాల్లో ఉండే సీసం, పాదరసం వంటి హానికర పదార్థాల వల్ల భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని, ఇవి మానవ నాడీ వ్యవస్థ, మెదడు, మూత్రపిండాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వివరించారు. పర్యావరణానికి హాని కలగకుండా ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ప్రత్యేకంగా సేకరించి, తగిన పద్ధతిలో రీసైక్లింగ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ మల్లన్న, ఉపాధ్యాయులు సువార్త, మమత, పద్మజ, గియాజుద్దీన్, శ్రీలత, శ్రీవాణి, సహిందర్ రాజు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




లక్ష్మీనగర్ (బి) ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

- లక్ష్మీనగర్ (బి) ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ
- దాతృత్వాన్ని చాటుకున్న బానోత్ గోవింద్ నాయక్, పానుగోత్ శ్రీను నాయక్

పాపన్నపేట/మెదక్, అక్టోబర్ 28, (ప్రజా తీర్పు ప్రతినిధి):

మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని లక్ష్మీనగర్ (బి) ప్రభుత్వ పాఠశాలలో నిరుపేద విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. బానోత్ గోవింద్ నాయక్, పానుగోత్ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో క్రీడా దుస్తులను అందజేయడంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు దాతలను అభినందించారు. ఈ సందర్భంగా పాపన్నపేట మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు భూజాత, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బంటు శిరీష, ఉపాధ్యాయురాలు పల్లె ప్రవంతి, గ్రామ సర్పంచ్ పాల్వ బుజ్జీ, ఉపసర్పంచ్ కేతావత్ మురళి, పంచాయతీ కార్యదర్శి మల్లేశం, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మాలోత్ శ్రీను, పాల్వ రవి, వార్డు సభ్యులు శ్రీను, విజయ, రేణుక, కుమార్‌తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు క్రీడల్లోనూ రాణించేందుకు ఇలాంటి సహాయ సహకారాలు ఎంతో ఉపయోగపడతాయని పలువురు పేర్కొన్నారు. నిరుపేద విద్యార్థులకు అండగా నిలిచి క్రీడా దుస్తులు అందించిన దాతల సేవాభావాన్ని అభినందించారు. అనంతరం దాతలు బానోత్ గోవింద్ నాయక్, పానుగోత్ శ్రీను నాయక్‌లను పాఠశాల తరఫున ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు సహాయం అందించిన దాతలకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.



జనాభా గణనకు క్షేత్రస్థాయిలో పటిష్ఠ ప్రణాళిక

మెదక్, అక్టోబర్ 28.(ప్రజా తీర్పు ప్రతినిధి):

జనాభా గణన--2027 రెండవ దశ నిర్వహణకు సంబంధించి అక్టోబర్ 28, 29 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ తరగతులను గురువారం అదనపు కలెక్టర్ నగేష్ ప్రారంభించారు. జనగణన--2027లో భాగంగా జనాభా గణన దశ--2కు సంబంధించిన శిక్షణ కార్యక్రమాన్ని మెదక్‌లోని ×ణూజ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, చార్జ్ అధికారులు మరియు అదనపు చార్జ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ జనాభా గణన రెండవ దశలో గణన బ్లాకులు, ఉప గణన బ్లాకుల ఏర్పాటుపై జనాభా గణనకు సంబంధించిన విధివిధానాలు, చేపట్టాల్సిన చర్యలు, అధికారుల బాధ్యతలు మరియు గణాంకాల సేకరణ ప్రక్రియపై శిక్షణ అందించారు. జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు హైదరాబాద్ నుంచి వచ్చిన జనగణన శాఖ అధికారినిలు మార్గదర్శకాలు, చించెట్టి మోనిక రెండు రోజులపాటు శిక్షణ అందిస్తున్నారు. అని వివరించారు. జనగణన ప్రక్రియను నిర్దేశిత నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపర్డెంట్లు తదితరులు పాల్గొన్నారు.

మెర్సిడీజ్ హిట్ అండ్ రన్ కేసు.. కొచ్చి పోలీసు కమీషనర్ బదిలీ

కేరళలోని కొచ్చి సిటీ పోలీసు కమీషనర్ కాళిరాజ్ మహేశ్ కుమార్‌ను బదిలీ చేశారు. మరో నలుగురు పోలీసుల్ని సస్పెండ్ చేశారు. చారనల్లూరులో జరిగిన మెర్సిడీజ్ కారు ప్రమాదం(వీవతీఎవనవం ష్ట్రఱ్-ుఅన-తీబఅ)లో దర్యాప్తు లోపాలు ఉన్నట్లు గుర్తించారు. దీంతో కేరళ సర్కారు కొచ్చి సిటీ కమీషనర్‌ను బదిలీ చేసింది. జిల్లా అదనపు జడ్జీకి చెందిన 17 ఏళ్ల కుమారుడు మెర్సిడీజ్ కారును డ్రైవ్ చేస్తూ 55 ఏళ్ల స్కూటర్ రైడర్‌ను ఢీకొట్టాడు.ఆ ప్రమాదంలో రైడర్ మృతిచెందాడు. అయితే ఈ కేసు విచారణలో కొచ్చి పోలీసు కమీషనర్ నిర్లక్ష్యం వహించినట్లు ప్రభుత్వం పేర్కొన్నది. మహేశ్ కుమార్ స్థానంలో ఆర్ నిషాంతిని నియమించారు. దక్షిణ ప్రాంత ఐజీగా పీ ప్రకాశ్‌ను నియమించారు. రాష్ట్ర హోంశాఖ ఈ ఆదేశాలు జారీ చేసింది.



తాండూరులో ఘనంగా కొమురం భీం వర్ధంతి వేడుకలు

ఆదివాసీ హక్కుల పరిరక్షణకు భీం ఆశయాలే స్ఫూర్తి

(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజా తీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) అక్టోబర్ 28

తాండూర్: తాండూర్ మండలంలో ఆదివాసీ వీరుడు, హక్కుల పోరాట యోధుడు కొమురం భీం వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసీ హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని, సమాజానికి అందించిన స్ఫూర్తిని నాయకులు స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కొమురం భీం తన జీవితాన్ని ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం అంకితం చేశారని తెలిపారు. భూమి, అడవి, నీటిపై ఆదివాసీల హక్కుల కోసం ఆయన సాగించిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. కొమురం భీం ఆశయాలను కొనసాగిస్తూ ఆదివాసీ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఆదివాసీల ఐక్యతతోనే హక్కులను సాధించుకోవచ్చని పేర్కొన్నారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నేటి యువత కొమురం భీం ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ఆదివాసీ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ తాండూర్ మండల అధ్యక్షుడు యాపాల సమ్మయ్య, తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడ్డం మణికుమార్, మంచిర్యాల జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు కుర్సెంగ బాపురావు, కొలవార్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గొలిశెట్టి బాపు, తుడుందెబ్బ విద్యార్థి సంఘం మండల ప్రధాన కార్యదర్శి అల్లకొండ అంజి, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, మంచిర్యాల జిల్లా డీసీసీ ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి, సర్పంచులు గాట్ల నర్సయ్య, ప్రభాత్ రావు, అచలాపూర్ ఉపసర్పంచ్ గట్టు సంతోష్ కుమార్‌తో పాటు తుడుందెబ్బ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా స్థాయి భజన పోటీలల్లో శ్రీ సాయి హనుమాన్ భజన మండలికి మొదటి బహుమతి

(వీ వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 27

మంచిర్యాల జిల్లా కేంద్రంలో నీ వీ స్వేరో ఫంక్షన్ హాల్లో వికాస తరంగిణి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వారి ఆధ్వర్యంలో శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి 70వ తిరునక్షత్ర మహోత్సవం సందర్భంగా భజన,చిరుతల రామాయణం,కోలాటం లాంటి పోటీ కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమం శ్రీ తిదండి దేవానాథ రామానుజ జీయర్ స్వామి ప్రత్యేక పర్యవేక్షణలో పోటీలు నిర్వహించడం జరిగింది.ఇట్టి పోటీలకు మొత్తం 13 టీములు రాగ ఈ పోటీలల్లో బెల్లంపల్లికి చెందిన శ్రీ సాయి హనుమాన్ భజన మండలి మొదటి బహుమతి దక్కించుకున్నారు.అలాగే ఈనెల 10న హైదరాబాదులో జరిగే కార్యకమానికి కూడా ఎన్నికైనట్టు తెలిపారు.శ్రీసాయి హనుమాన్ భజన మండలి సభ్యులను పలువురు అభినందించారు...



పాపన్నపేట ఉన్నత పాఠశాలలో వ్యక్తిత్వ వికాస తరగతులు

పాపన్నపేట/మెదక్ ,అక్టోబర్28, (ప్రజా తీర్పు ప్రతినిధి):

మండల పరిధిలోని పాపన్నపేట ఉన్నత పాఠశాలలో(పాపన్నపేట హై స్కూల్) బుధవారం వ్యక్తిత్వ వికాస తరగతులు, కెరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రముఖ మానసిక వ్యక్తిత్వ వికాస నిపుణులు కిషోర్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. మనోధైర్యాన్ని కలిగి ఉండాలని, కుంగుబాటుకు గురికావద్దని సూచించారు.ప్రతి ఒక్కరు ఏదో ఒక రంగంలో విశిష్టమైన నైపుణ్యం ఉంటుందని, దానిని వెలికి తీసి ముందుకు వెళ్లాలన్నారు. అదేవిధంగా కెరీర్ గైడెన్స్ పైన డిగ్రీ కళాశాల స్కిల్ డెవలప్మెంట్ మెంటార్ ఆంజయ్య విద్యార్థులకు పదవ తరగతి తర్వాత ఏ ఏ కోర్సుల్లో చేరాలి, ఏ అవకాశాలుంటాయో వివరంగా తెలిపారు. తదనంతరం కెరీర్ గైడెన్స్ కరపత్రాలను ఆవిష్కరించి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశం, నాగరాజు, అంజాగౌడ్, ప్రవీణ్, మోహన్ రావు, రియాజ్, విశ్వనాథ్, శ్రీహరి పాల్గొన్నారు.

ఘరానా దొంగ అరెస్ట్

(జక్కుల శ్రీకాంత్ ప్రజాతీర్పు ప్రతినిధి) అక్టోబర్ 28



కరీంనగర్ :రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడి తప్పించుకుని తిరుగుతున్న ఓ ఘరానా దొంగను కరీంనగర్ రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి కథనం మేరకు పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం అల్లీపూర్ కు చెందిన బాలసాని అజయ్ ఇంటర్ చదువుతూ దొంగతనాలు చేయడం మొదలు పెట్టాడు. గతంలో మానకొండూరు మండలం ఊటూరు బ్యాంకులో దోపిడీ చేసిన కేసుతో పాటు సుల్తానాబాద్ లో జరిగిన మూడు దొంగతనం కెసుల్లో అరెస్టు అయ్యాడు. తర్వాత 2025లో హైదరాబాద్ వెళ్లిన అజయ్ షాపింగ్ మాల్ లో సేల్స్ మేన్ గా కొంతకాలం పని చేశాడు. అక్కడే సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్న రాజుతో పరిచయం పెంచుకొని బైక్ పై శ్రీశైలం వెళ్లి తిరుగు ప్రయాణంలో నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంట్లోకి చోరీకి పాల్పడి రెండున్నర తులాల బంగారం, కొంత నగదు ఎత్తుకెళ్లాడు.కరీంనగర్ కు వచ్చిన అజయ్ విజయ్ నగర్ కాలనీలోని ఓ ఇంట్లో పావుతులం బంగారం, 25తులాల వెండి అపహరించాడు. వేలిముద్రలు పోలీసులకు దొరకకుండా అజయ్ అదే ఇంట్లో ఉన్న కారం పొడి చల్లి క్లూస్ టీమ్ కు చిక్కకుండా తప్పించుకునేందుకు ప్లాన్ వేశాడు. గత ఆగస్టు నెలలో జరిగిన ఈ దొంగతనం గురించి కరీంనగర్ రూరల్ పోలీసులు నిందితున్ని బుధవారం మధ్యాహ్నం బొమ్మకల్ కోకోకోలా దాభా వద్ద అరెస్ట్ చేశారు. అజయ్ కి సంబంధించిన ఆనవాళ్లను నాట్ గ్రిడ్ యాప్ ద్వారా సేకరించిన పోలీసులు అతనే నిందితుడని టెక్నికల్ గా నిర్ధారించారు. అజయ్ ని అరెస్టు చేసి కరీంనగర్ కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

ఈ -వ్యర్థాల సేకరణపై అవగాహన కార్యక్రమం

హుస్నాబాద్ ఆగస్టు 27 రవీందర్ ప్రజా తీర్పు



స్వచ్ఛతా హీ సేవా స్పెషల్ క్యాంపెయిన్ 6.0 లో భాగంగా బుధవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల హుస్నాబాద్ లో ఈ-వ్యర్థాల సేకరణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు తడి చెత్త – ఆకుపచ్చ బిన్, పొడి చెత్త – నీలం బిన్, తిరస్కరించిన వ్యర్థాలు – ఎరుపు బిన్, ఈ-వ్యర్థం – నలుపు బిన్ గురించి వివరించడం జరిగింది. వ్యర్థాలు మాట్లాడినట్లుగా విద్యార్థులతో పాత్రధారణ చేయించి, పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం విద్యార్థులు తమ ఇళ్ల నుండి తీసుకువచ్చిన పాత మొబైల్స్, ఛార్జర్లు, వైర్లు, బ్యాటరీలు, ఎలక్ట్రానిక్ బోర్డులు వంటి ఈ-వ్యర్థాలను నలుపు బిన్ లో సేకరించారు. సేకరించిన వ్యర్థాలను రీసైక్లర్ కు అందజేసి సురక్షితంగా రీసైక్లింగ్ చేయించనున్నట్లు పాఠశాల ప్రదానోపాధ్యాయులు తెలిపారు. ఈ వ్యర్థాలను బయట పడేయడం వల్ల లేదా కాల్చడం వల్ల భూమి, నీరు, గాలి కలుషితమవుతాయని, రీసైక్లింగ్ ద్వారా బంగారం, వెండి, రాగి వంటి విలువైన లోహాలను తిరిగి పొందవచ్చని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు కె. వాసుదేవ్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు పర్యావరణ కలుషితాలను గుర్తించి వాటిని సమర్థవంతంగా వేరుచేసి వాతావరణం కలుషితం కాకుండా జాగ్రత్తలు పాటించాలని ఈ-వ్యర్థాలు బయట పడ వేయకుండా సరైన వ్యక్తులకు అందిస్తే తిరిగి పునరుద్ధరించేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. విద్యార్థులు సరైన అవగాహనతో మెలగాలని భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల ఎకో క్లబ్ ఇంచార్జ్ ఉపాధ్యాయులు వి. వెంకట రమణారెడ్డి వ్యర్థాలను వేరుచేసి ఏఏ బిన్లలో వేయాలో వేరు చేసే విదానాన్ని తెలియచేసి క్విజ్ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు బి. మార్కండేయ,కె.శ్రీధర్ మరియు ఉపాధ్యాయులు ఎల్. వీరారెడ్డి, బి . రాజేందర్, కె. రజిత,జి.రమేష్, ఎల్ సుభాష్, కె.వెంకటమల్లు,ఆర్. శ్రీనివాస్, బి. రాజయ్య, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పేద ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీపీఐ పార్టీ పోరాటం

- భగత్ సింగ్ నగర్ కాలనీలో ఇంటి పట్టాలు రానివారికి వెంటనే మంజూరు చేయాలి:– ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

(మొక్క ఉపేందర్, ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) అక్టోబర్, 28:



మేడ్చల్ జిల్లా మల్కాజ్గిరి జిహెచ్ఎంసి ఉప్పల్ జోన్ మేడిపల్లి మండలం, బోడుప్పల్ సర్కిల్, 10వ, డివిజన్ భగత్ సింగ్ నగర్ కాలనీలో మండల సిపిఐ పార్టీ కార్యదర్శి రచ్చ కిషన్ అధ్యక్షతన కాలనీలో నివసిస్తున్నా.. ఇంటి పట్టాలు రాని గుడిసె వాసులందరికీ వెంటనే ఇంటి పట్టాలు మంజూరు చేయాలంటూ నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి, వర్గ సభ్యులు వి.ఎస్ బోస్, జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ హాజరవడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముందుగా సిపిఐ పార్టీ జెండాను రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఎగరవేయడం జరిగినది. కాలనీ మొత్తం తిరిగి ప్రజల జీవన విధానాన్ని పరిశీలించారు. కాలనీలో నివసిస్తున్న ప్రజలకు ప్రభుత్వం మౌలిక వసతులు సరిగా లేవని, మౌలిక వస్తువులు వెంటనే కల్పించాలని కోరుతూ.. సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కాలనీ వాసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను స్థానిక ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కాలనీ అభివృద్ధికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టి, ప్రజలకు అవసరమైన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, వీధి దీపాలు, మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. అదేవిధంగా ఇప్పటివరకు ఇంటి పట్టాలు పొందని అర్హులైన పేదలకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని, ఈ సమావేశంలో చర్చించారు. పేద ప్రజల హక్కుల పరిరక్షణ, మౌలిక సదుపాయాల కల్పన, అర్హులైన నిరుపేదలకు న్యాయం జరిగే వరకు సీపీఐ పార్టీ పేద ప్రజల పక్షాన నిలబడి, పోరాటం కొనసాగిస్తుందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, పేదల సంక్షేమం, కాలనీల సమగ్ర అభివృద్ధి కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, ప్రభుత్వం స్పందించి భగత్ సింగ్ నగర్ కాలనీ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి. దామోదర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు జె లక్ష్మి, ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి ముడి మార్టిన్, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ఉపాధ్యక్షులు, తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల జేఏసీ నాయకుడు డాక్టర్ మొక్క ఉపేందర్, కే ధర్మేందర్, సత్య ప్రసాద్, సిపిఐ పార్టీ నాయకులు వీబి బాలరాజ్, కావాలని నరసింహ, సిహెచ్ మాధవి, జి నాగరాజు, కే ప్రమీల, దండు రమేష్, లొట్టి ఈశ్వర్ , కె జయచంద్ర, కే మహాలక్ష్మి, ఎండి అన్వర్, ఇస్తారి, సోమరాజు, రామకృష్ణ, మొగులయ్య, యాదగిరి, కాలనీవాసులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మంత్రి పొన్నం కు పంటలు ఎండిపోవడం కనిపించడం లేదా?

- చిగురుమామిడి మండలం ను కరువు మండలంగా ప్రకటించకపోవడం బాధాకరం
- బీజేపీ మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్

హుస్నాబాద్ అక్టోబర్ 27 రవీందర్ ప్రజా తీర్పు



రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం 365 కరువు మండలాలను ప్రకటించగా అందులో హుస్నాబాద్ నియోజకవర్గం లోని చిగురుమామిడి మండలం లేకపోవడం బాధాకరం అని చిగురుమామిడి బీజేపీ మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్ అన్నారు. చిగురు మామిడి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోవడంపై నిరసిస్తూ బుధవారం చిగురుమామిడి బస్టాండ్ వద్ద బీజేపీ నాయకులు ధర్నా చేపట్టారు. దీంతో వాహనాలు స్తంభించిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని బీజేపీ నాయకులకు నచ్చజెప్పి ప్రయత్నం చేసినప్పటికీ వినలేదు. దీంతో వారిని బలవంతంగా పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇప్పటికే రైతాంగం వర్షాలు పడక ఇబ్బందులు పడుతూ, వేసిన పంటలకు ప్రభుత్వం సరైన కరంట్ ఇవ్వక పంటలు ఎండిపోతుంటే స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ కు కనబడడం లేదా అని ప్రశ్నించారు? కరువు మండలాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడానికి సిద్ధంగా ఉన్నపటికీ రాష్ట్ర ప్రభుత్వం అనేక మండలాలను గుర్తించడంలో విఫలమైందని ఎల్ ని నో ప్రభావం ఎక్కువ ఉంటుందనీ వచ్చే యాసంగి పంటలు వేయవద్దని స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికే పంటలు సరిగా పండక నష్ట పోతున్న చిగురుమామిడి రైతులకు యాసంగి పంటలు పండడానికి ఇబ్బందిగా ఉన్నందున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చిగురుమామిడి మండలాన్ని కరువు మండలాల జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు అచ్చ రవీందర్, మండల ప్రధాన కార్యదర్శులు గునుకుల మధుసూదన్ రెడ్డి, బుద్దర్తి మహేందర్, ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు కంది శంకర్, బీజేవైఎం జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ కాసాని సతీష్, మండల ఉపాధ్యక్షుడు గందె చిరంజీవి, పేసారి హరీష్ కార్యదర్శులు తులైలా వెంకటేష్, కోమటి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు పడాల శ్రీనివాస్, విశ్వకర్మ సెల్ మండల కన్వీనర్ గొల్లపెల్లి సదాచారి, నరేందర్ రెడ్డి బూత్ అధ్యక్షులు శ్యామకురా శేఖర్ రెడ్డి, బొమ్మగాని మధు, బరిగేల మోహన్, పెండ్యాల రాజేందర్, కయ్యం రజనీకాంత్ బీజేవైఎం నాయకుడు గోలి ప్రతినావ్ రెడ్డి, సంగెం అజయ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



కరువు జాబితాలో కరీంనగర్ జిల్లాకు తీవ్ర అన్యాయం

- జిల్లాలోని అన్ని మండలాలను కరువు జాబితాలో చేర్చాలి
- జిల్లా కలెక్టర్ కువినతిపత్రం సమర్పించిన బిజెపి నేతలు

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ అక్టోబర్ 28)

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు ప్రభావిత మండలాల జాబితాలో కరీంనగర్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని , జిల్లాలోని అనేక మండలాల్లో కరువు పరిస్థితులు తాండవిస్తున్నప్పటికీ, వాటిని విస్మరించి మరో 3 మండలాలను కరువు జాబితాలో చేర్చకపోవడం పట్ల బిజెపి శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు బుధవారం కరీంనగర్ జిల్లాలోని అన్ని మండలాలను కరువు జాబితాలో చేర్చాలని , మొత్తం కరీంనగర్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బిజెపి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, బాస సత్యనారాయణ రావు జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జ శ్రీనివాస్ రావు కనుమల్ల గణపతి డిప్యూటీ మేయర్ రాష్ట్ర అధికార ప్రతినిధి వై సునీల్ రావు పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డిలుజిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. సకాలంలో వర్షాలు కురవకపోవడం, కరెంట్ సరిగ్గా అందకపోవడం వల్ల జిల్లాలో పంట దిగుబడి పూర్తిగా దెబ్బతిన్నదని, భూగర్భ జలాలు ఎండిపోయాయని తెలిపారు. సాగు, తాగు నీటికి తీవ్ర కొరత ఏర్పడటంతో రైతులు, సామాన్య ప్రజల ఆర్థిక స్థితిగతులు, జీవన ప్రమాణాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం సాధారణ వర్షపాతం గణాంకాల ఆధారంగా కాకుండా, మండలాల వారీగా నమోదైన వర్షపాతం, నేలలో తేమ, పంటల నష్టం, సాగునీటి లభ్యత, భూగర్భ జలాల స్థాయి, ఉపగ్రహ చిత్రాలు, వ్యవసాయ శాఖ క్షేత్రస్థాయి నివేదికలు రైతుల ఫిర్యాదులను పరిగణలోకి తీసుకొని కరువు ప్రభావిత ప్రాంతాలను శాస్త్రీయంగా అంచనా వేయాలని డిమాండ్ చేశారు.అర్హత ఉన్న ప్రతి మండలాన్ని కరువు ప్రభావిత జాబితాలో చేర్చాలని, కరువు ప్రభావిత రైతులకు వర్తించే ఇన్పుట్ సబ్సిడీ, పంట రుణాల పునర్వ్యవస్థీకరణ, సాగునీరు, తాగునీరు, పశుగ్రాసం వంటి సహాయక చర్యల అమలుపై యుద్ధ ప్రాతిపదికన సమీక్ష నిర్వహించాలని కోరారు. రైతు సంక్షేమం, వ్యవసాయ పరిరక్షణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ స్థిరత్వాన్ని దృష్టిలో ఉంచుకొని కరీంనగర్ జిల్లా రైతులకు సంపూర్ణ న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను కోరారు.

జవహర్‌నగర్ రాంకీ డంపింగ్ యార్డ్‌పై యాదగిరి గౌడ్ ఆగ్రహం!

(వినోద్, ప్రజా తీర్పు, జవహర్ నగర్, మేడ్చల్ జిల్లా) అక్టోబర్ 28



జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ కాలుష్య సమస్యపై ప్రజల ఆందోళన కొనసాగుతోంది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని దమ్మాయిగూడ మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ నాయకులు యాదగిరి గౌడ్ కోరారు. డంపింగ్ యార్డ్ కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పర్యావరణంపై పడుతున్న ప్రభావంపై మరోసారి చర్చ మొదలైంది. కాలుష్య సమస్యను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులతో కలిసి యాదగిరి గౌడ్ కోరారు. ఈ నేపథ్యంలో మీడియాతో మాట్లాడిన యాదగిరి గౌడ్, ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. డంపింగ్ యార్డ్ సమస్యను నిర్లక్ష్యం చేయకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ సమస్యకు పరిష్కారం ఎప్పుడు లభిస్తుందనే ప్రశ్న స్థానికుల్లో నెలకొంది. ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు తరపున కోరుతున్నాని తెలిపారు.

బీసీ ఆజాదీ స్టూడెంట్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా చిన్నూరి జయంత్ నియామకం

నర్సంపేట రూరల్, అక్టోబర్ 28, ప్రజా తీర్పు ప్రతినిధి:



హనుమకొండ: బీసీ ఆజాదీ స్టూడెంట్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా చిన్నూరి జయంత్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు పంజాల రేవంత్ ప్రకటించారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ, బీసీ విద్యార్థుల అభ్యున్నతి, విద్యారంగంలో సమాన అవకాశాల సాధన, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం జయంత్ కృషి చేయాలని ఈ సందర్భంగా పంజాల రేవంత్ ఆకాంక్షించారు. తనపై నమ్మకంతో హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు పంజాల రేవంత్‌కు చిన్నూరి జయంత్ కృతజ్ఞతలు తెలిపారు. బీసీ విద్యార్థుల హక్కుల సాధన కోసం, విద్యార్థి సమాజ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, సంఘాన్ని హనుమకొండ జిల్లాలో మరింత బలోపేతం చేస్తానని జయంత్ పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, బీసీ విద్యార్థుల గొంతుకగా నిలిచి, సంఘం ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని చిన్నూరి జయంత్ తెలిపారు.

రక్తదానం చేసి బాధ్యతను చాటుకున్న ఎస్ఐ లు

అభినందించిన పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్

హుస్నాబాద్ అక్టోబర్ 27 రవీందర్ ప్రజా తీర్పు



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక రక్తదాన శిబిరంలో హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డి, అక్కన్నపేట ఎస్ఐ ప్రశాంత్, కోహెడ ఎస్ఐ అభిలాష్ రక్తదానం చేశారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముగ్గురు ఎస్ఐ లు స్వచ్ఛందంగా రక్తదానం చేసి సామాజిక బాధ్యతను చాటుకోవడం విశేషం. ఈ సందర్భంగా రక్తదానం చేసిన ఎస్ఐ లను సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్ అభినందించారు. వారికి ఈ సందర్భంగా ప్రశంసాపత్రంలు అందజేసి సత్కరించారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి రక్తదానం ఎంతో ఉపయోగపడుతుందని, రక్తదానం ద్వారా ఆపదలో ఉన్నవారికి సహాయం అందించవచ్చనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పోలీస్ సిబ్బంది రక్తదాన శిబిరంలో పాల్గొనడం ద్వారా సమాజ సేవ పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు.



నలుగురు ఏఆర్ కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్స్ గా ఉద్యోగోన్నతి.

- ప్రమోషన్ తో పాటు బాధ్యతలు పెరుగుతాయి.
- ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలి.
- కె.నరసింహ ఐపిఎస్, ఎస్పీ సూర్యాపేట జిల్లా.

(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) అక్టోబర్ 28

ఆర్మూడ్ రిజర్వ్ నందు కానిస్టేబుల్స్ గా పని చేస్తున్న రాంబాబు, రామారావు, అశోక్, బషీర్ లు నలుగురు ఏఆర్ హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందారు. ఈమేరకు జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు ప్రమోషన్ పొందిన హెడ్ కానిస్టేబుల్ లకు ప్రమోషన్ ఉత్తర్వులు అందజేసి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ఉద్యోగోన్నతి తో పాటుగా బాధ్యతలు పెరుగుతాయని బాధ్యతలు కు అనుగుణంగా విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని, పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఎస్పీ గారు కోరినారు. క్రమశిక్షణతో మెలగాలని, తోటి సిబ్బందిని గౌరవించాలని సమన్వయంతో ముందుకెళ్లాలని కోరినారు. ఆరోగ్యం పట్ల, కుటుంబాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎస్పీ గారి వెంట అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, ఆర్మూడ్ డీఎస్పీ నరసింహ చారి, ఆర్.ఐ ప్రవీణ్ కుమార్, పోలీస్ సంఘం అధ్యక్షులు రమేష్, కార్యదర్శి కిరణ్, సిబ్బంది ఉన్నారు.

జగిత్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్)అక్టోబర్28



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసులు, ట్రాఫిక్ నిబంధనల అమలు, రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యలపై సమీక్షించారు.పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్లు, ఈ-చలాన్ విధానం, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించిన వివరాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా ట్రాఫిక్ పోలీసులు విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లా కేంద్రంలో పెరుగుతున్న వాహనాల రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, విద్యాసంస్థల పరిసరాలు, బస్టాండ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, సంబంధిత శాఖల సమన్వయంతో ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపేవారు, అతివేగంగా ప్రయాణించేవారు, రాంగ్ రూట్‌లో వాహనాలు నడిపేవారు, ట్రిపుల్ రైడింగ్ చేసేవారు, హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులు, సీట్ బెల్ట్ ధరించని వాహనదారులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మైనర్లు వాహనాలు నడపకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై నిరంతర తనిఖీలు చేపట్టాలని తెలిపారు. ఎస్పి వెంట డిఎస్పి పురుషోత్తం రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేశం, సిబ్బంది ఉన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020